News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :151 | ఖమ్మం | గురువారం, జూలై 9, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# ‘కొత్త కేటాయింపు కాదు’

## తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ



సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ -2 కేటాయించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారని.. కానీ వాస్తవాలు దాచిపెట్టి వేరేలా చిత్రీకరిఓచడం సరికాదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమా ర్క అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. 2013 సెప్టెంబర్ 16న ఈ కోల్ బ్లాక్‌ను ఆనాటి యూపీఏ ప్రభుత్వం సింగరేణికి కేటాయించిందని గుర్తు చేశారు. ఇప్పుడు కొత్తగా కోల్ బ్లాక్ కేటాయించినట్లు చెప్పడం ఏంటి అని ప్రశ్నించారు. మైనింగ్ లీజుకు దరఖాస్తు చేస్తే ఇన్నాళ్లూ పెండింగ్‌లో పెట్టారని.. ఎమ్ఎమ్‌బీఆం యాక్ట్ రాకముందే ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని తెలిపారు. కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా2లో



# రైతులకు శుభవార్త..

## రెండెకరాలకు ఒకేసారి యూరియా

## సులభతరం చేసిన వ్యవసాయ శాఖ.. యాప్‌లో కీలక మార్పులు

ఈ వానాకాలం సీజన్‌లో 45 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం సిద్దిపేట: యూరియా కోసం రైతులు తెల్లవారుజాము నుంచే ఆగ్రోస్ కేంద్రాలు, సహకార సంఘాలు, ఎరువుల దుకాణాల ముందు గంటల తరబడి బారులు తీరాల్సిన అవసరం ఇక ఉండదు. రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, యూరియా పంపిణీ వ్యవస్థను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. గత యాసంగిలో ప్రవేశపెట్టిన యాప్ ద్వారా బుకిం గ్ విధానంలో వ్యవసాయ శాఖ అధికారులు మార్పులు చేశారు. ఈ నిబంధనలు తక్షణమే అమల్లోకి వచ్చాయని అధికారులు తెలిపారు.

**నిల్వలుసిద్ధం:** ఈ వానాకాలం సీజన్‌లో సిద్దిపేట జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయని అంచనా. దీనికి గాను 45,933 మెట్రిక్ టన్నుల వివరాలు 2లో..




# తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా గురువారం తెలంగాణలో పర్యటించనున్నారు. పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ వివరాలు 2లో..



# భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడమే లక్ష్యంగా ‘అల్-మాలిక్ ఇస్లామిక్ యూత్’ ఏర్పాటు

2

-విజయవాడలో ఎన్ఐఏ మెగా దాడులు: ఐసిస్, అల్ ఖైదా టెర్రర్ నెట్‌వర్క్ గుట్టురట్టు!
-వించిపేట పరిసర ప్రాంతాల్లో ఎన్ఐఏ విస్తృత సోదాలు
-విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షుకూర్ ఆదేశాలతో ఐసిస్, అల్ ఖైదా నెట్‌వర్క్ విస్తరణ




# ఢిల్లీ నుంచి సిలిగురికి 6 గంటల్లో

## సిలిగురికి 6 గంటల్లో.. పట్టాలెక్కిన బుల్లెట్ రైల్ ప్లాన్

దేశంలో హైస్పీడ్ రైల్వే విస్తరణకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేస్తోంది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు తోడు ఢిల్లీ కేంద్రంగా నాలుగు కొత్త హైస్పీడ్ రైలు కారిడార్ల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. వివరాలు 2లో..

# నిరంజన్ మృతి కలచివేసింది



హనుమకొండకు చెందిన తన అభిమాని నిరంజన్ మృతిపై ఆంధ్రప్ర దేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సోషల్ మీడియా వేదికగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ‘నిరంజన్ ఇక లేడనే వార్త నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది’ అంటూ పవన్ కల్యాణ్ సంతాపం వ్యక్తం చేశారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అలాగే నిరంజన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వివరాలు 2లో..

# ధరణి అక్రమాలపై సిట్ దర్యాప్తు..

## 2020 నుంచి భూ లావాదేవీలన్నీ పరిశీలన




2

తెలంగాణ పత్రిక ప్రతినిధి:

ధరణి అక్రమాలపై ఇప్పటివరకు జరిగిన విచారణ వివరాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అధికారులు సమర్పించినట్లు సమాచారం.

# రైతు డిస్కం ఏర్పాటులో ట్విస్ట్!

2



## మళ్లీ స్టార్ట్.. ఇరాన్‌తో యుద్ధంపై డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన.. ఏమన్నారంట..!

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇటీవలే ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై తాజాగా డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పందం గడువు ముగిసిపోయిందని బాంబు పేల్చాడు. టర్కీలో జరిగిన నాటో సదస్సు వేదికగా డోనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారుగత 3 వారాల క్రితం ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన వివరాలు 2లో..

# ఇండోనేషియా నుంచి మోదీకి ఐదు యుద్ధ విమానాల ఎస్కార్ట్



-మోదీకి ఇండోనేషియా మరో అరుదైన గౌరవం.. వీడ్కోలులోనూ వెంట వచ్చిన యుద్ధ విమానాలు
-3 రోజుల పర్యటన ముగించుకుని ఆస్ట్రేలియాకు బయలుదేరిన ప్రధాని
-విమానాశ్రయంలో అధ్యక్షుడు ప్రబోవో స్వయంగా వీడ్కోలు
-రక్షణ, సాంకేతిక రంగాల్లో కొత్త సహకారానికి మార్గం
-ఇండోనేషియా మోదీ కృతజ్ఞతలు

మూడు రోజుల అధికారిక పర్యటన ముగించుకుని ఇండోనేషియా నుంచి ఆస్ట్రేలియాకు బయలుదేరిన ప్రధాని నరేంద్ర మోదీకి ఆ దేశం నుంచి అరుదైన గౌరవం దక్కింది. మోదీ ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానానికి ఇండోనేషియా వైమానిక దళానికి చెందిన ఐదు యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వెళ్లాయి. రెండు దేశాల మధ్య బలపడుతున్న సంబంధాలకు ఇది ప్రతీకగా నిలిచింది. ఇండోనేషియా గగనతలంలో మోదీ విమానంతో పాటు యుద్ధ విమానాలు సమాంతరంగా ప్రయాణించిన దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మోదీ వివరాలు 2లో..

# తెలంగాణలో పెట్టుబడులకు కెనడా ఆసక్తి..

## సీఎం రేవంత్‌తో హైకమిషనర్ భేటీ



ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు గ్రీన్ గ్రోత్ ఎకనమిక్ సమ్మిట్ నిర్వహిస్తున్న మెరీడియన్ కలెక్టివ్ ప్రతినిధులు రిత్వికా భట్టాచార్య , ఉమా భట్టాచార్య, లోక్‌సభ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం వివరాలు 2లో..

## తెలంగాణలో రూ.300 కోట్ల గోద్రేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్..

ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి తో గోద్రేజ్ గ్రూపు సంస్థల కార్పొరేట్ అఫేర్స్ ప్రెసిడెంట్ రాకేష్ స్వామి, ఆగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగత నియోగి భేటీ



## తెలంగాణలో పెట్టుబడులకు కెనడా ఆసక్తి...

కెనడా హైకమిషనర్ క్రిస్ కూటర్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. సీఎం నేతృత్వంలోని తెలంగాణ బృందం కెనడాలో పర్యటించాలని ప్రతినిధులు ఆహ్వానం పలికారు. తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు కెనడా కంపెనీలకు సీఎం ఆహ్వానం పలికారు. తెలంగాణలో పెట్టుబడులు పెంచేందుకు కెనడా ప్రతినిధులు ఆసక్తి చూపించారు. మూసీ రివర్‌ఫ్రంట్, మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీపై కీలక చర్చలు జరిపారు. హరిత ఆర్థిక వ్యవస్థ, సౌర విద్యుత్ రంగాల్లో కెనడా సహకారం కోరారు సీఎం. హైదరాబాద్‌లో కెనడా యూనివర్సిటీల మల్టీ-క్యాంపస్ ఏర్పాటు ప్రతిపాదన చేశారు. ఐటీ, లైఫ్ సైన్సెస్, డిఫెన్స్, ఏరోస్పేస్‌లో తెలంగాణ పురోగతిని వివరించారు. తెలంగాణపై కెనడా కంపెనీల విశ్వాసం పెరుగుతోందని క్రిస్ కూటర్ తెలిపారు. ఉద్యోగాల కల్పన, పెట్టుబడుల ఆకర్షణలో తెలంగాణను హైకమిషనర్ ప్రశంసించారు. ఇంధనం, పట్టణాభివృద్ధి, డిఫెన్స్ రంగాల్లో కెనడా ట్రేడ్ డెలిగేషన్ త్వరలో తెలంగాణకు రానుందని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని కెనడా ప్రతినిధులు హామీ ఇచ్చారు.

## తెలంగాణలో రూ.300 కోట్ల గోద్రేజ్ ఆయిల్ పామ్ ప్రాజెక్ట్..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ప్రెసిడెంట్( కార్పొరేట్ వ్యవహారాలు) రాకేశ్‌స్వామి, గోద్రేజ్ అగ్రోవెట్ ఆయిల్ పామ్ బిజినెస్ సీఈఓ సౌగతో నియోగి బుధవారం కలిశారు. గోద్రేజ్ ఆగ్రోవెట్ కంపెనీ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణపైన ముఖ్యమంత్రికి నివేదిక అందజేశారు రాకేశ్ స్వామి. తెలంగాణలోనే మొట్టమొదటి ప్రైవేట్ సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ త్వరలో ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో పలు కీలక అంశాలపైన సీఎం చర్చించారు. ఖమ్మం జిల్లాలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 700 మందికి పైగా ఉపాధి లభించనుంది. ఆయిల్ పామ్ ప్రాసెసింగ్, నర్సరీ, ఆర్ అండ్ డీ కేంద్రం, సీడ్ గార్డెన్ ఏర్పాటు కోసం ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం గుబ్బగుర్తి గ్రామంలో 113.5 ఎకరాల భూమిని గోద్రేజ్ ఆగ్రోవెట్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. సీడ్ గార్డెన్ కోసం అదనంగా 35 నుంచి 40 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్నిఈ సంస్థ కోరింది. ప్రాసెసింగ్ మిల్ కోసం రోడ్డును విస్తరించాలని ముఖ్యమంత్రిని ఈ సంస్థ ప్రతినిధులు కోరారు. టీజీఐఐసీ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ చేపట్టాలని సంబంధిత అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## ఢిల్లీ నుంచి సిలిగురికి 6 గంటల్లో.. పట్టాలెక్కిన బుల్లెట్ రైల్ ప్లాన్

వీటిలో ఢిల్లీ-వారణాసి-సిలిగురి కారిడార్ అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌గా పట్టాలెక్కుతోంది. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించిన ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లలో ఒకటిగా, దేశంలోనే అత్యంత పొడవైన బుల్లెట్ రైలు మార్గంగా రూపుదిద్దుకోనుంది. ఈ ప్రాధాన్య కారిడార్లకు సుమారు రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి అవసరమవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ ప్రతిపాదిత కారిడార్ సుమారు 1,705 కిలోమీటర్ల పొడవు ఉండగా.. ప్రస్తుతం దాదాపు 20 గంటల సమయం పట్టే ఢిల్లీ-సిలిగురి ప్రయాణాన్ని కేవలం 6 గంటల్లో పూర్తిచేసే దిశగా ప్లాన్ చేస్తున్నారు అధికారులు. ఈ మార్గంలో ఢిల్లీ, నొయిడా, ఆగ్రా, లఖ్‌నవూ, వారణాసి, బక్సర్, పాట్నా, బేగుసరాయ్, ఖగారియా, కటిహార్, సిలిగురి వంటి ప్రధాన నగరాలు అనుసంధానంకాను న్నాయి. భవిష్యత్తులో ఈ మార్గాన్ని గువాహటి వరకు విస్తరించే అవకాశాన్ని కూడా అధికారులు పరిశీలిస్తు న్నారు.ఈ ప్రాజెక్టులో గంటకు గరిష్ఠంగా 320 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ రైళ్లు నడిచేలా అధికా రులు ప్లాన్ చేశారు. ప్రస్తుతం రైల్వే శాఖ సర్వేలు, సాధ్యాసాధ్యాల అధ్యయనాలు నిర్వహి స్తుండగా, ఢిల్లీ-వారణాసి హైస్పీడ్ కారిడా ర్‌కు సంబంధించిన సివిల్ నిర్మాణాల డిజైన్ కన్సల్టెన్సీ కోసం నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్(NHSRCL) టెండర్లనూ ఆహ్వానిం చింది. మరో వైపు.. ఢిల్లీ-జైపూర్-ఉదయ్‌పూర్-అహ్మదాబా ద్, ఢిల్లీ-అమృత్‌సర్-జమ్మూ కారిడార్లు కూడా ప్రతిపాదనల్లో ఉన్నాయి. ఇవి అమల్లోకి వస్తే ఉత్తర, పశ్చిమ, తూర్పు భారత ప్రాంతాల మధ్య వేగవంతమైన రైలు అనుసంధానం ఏర్పడుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే.. ఢిల్లీ కేంద్రం గా ప్రతిపాదించిన ఈ నాలుగు బుల్లెట్ రైలు మార్గాల్లో ఏదీ ఇంకా నిర్మాణ దశలోకి చేరలేదు. సర్వేలు, మార్గ నిర్ధారణ, డీపీఆర్‌లు, ఆర్థిక అనుమతులు వంటి ప్రక్రియలు కొనసాగుతున్నాయి. మరోవైపు ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ రైలు తొలి దశను 2027లో, పూర్తి కారిడార్‌ను 2029 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని రైల్వే శాఖ లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇండోనేషియా నుంచి మోదీకి ఐదు యుద్ధ విమానాల ఎస్కార్ట్

మోదీ జకార్తాకు చేరుకున్న సమయంలోనూ ఆయన విమానానికి ఇండోనేషియా ఫైటర్ జెట్లు ఎస్కార్ట్‌గా వచ్చి స్వాగతం పలికాయి. పర్యటన ముగిసిన తర్వాత ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియా ంటో స్వయంగా విమానాశ్రయానికి వచ్చి మోదీకి వీడ్కోలు పలికారు. విమానంలోకి ఎక్కే ముందు ఇద్దరు నాయకులు ఆత్మీయంగా ఆలింగనం చేసుకు న్నారు. ఈ పర్యటనతో భారత్, ఇండోనేషియా మధ్య పలు కీలక రంగాల్లో సహకారానికి కొత్త అవకాశాలు ఏర్పడ్డాయని ప్రధాని మోదీ తెలిపారు. రక్షణ, భద్రత, సముద్ర సహకారం, కృత్రిమ మేధ, డిజిటల్ ఇన్నోవేషన్ వంటి రంగాల్లో కలిసి పనిచేసే దిశగా కీలక అడుగులు పడ్డాయని పేర్కొన్నారు. తనకు ఆత్మీయ స్వాగతం పలికిన ఇండోనేషియా ప్రజలకు, అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోకు మోదీ కృతజ్ఞత లు తెలిపారు. ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ఆయన చూపిన వ్యక్తిగత చొరవను ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులకు శుభవార్త.. రెండెకరాలకు ఒకేసారి యూరియా!

ఈ వానాకాలం సీజన్‌లో సిద్దిపేట జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో పంటలు సాగు కానున్నాయని అంచనా. దీనికి గాను 45,933 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని గుర్తించారు. ప్రస్తుతం జిల్లాలో 9 వేల మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉంది. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో యాప్ ద్వారా 2,52,960 బస్తాల యూరియాను రైతులు కొనుగోలు చేశారు.

**కొత్త విధానం ఇలా...**

రైతుల భూవిస్తీర్ణాన్ని బట్టి యూరియా బుకింగ్ చేసుకునేలా దశలవారీ విధానాన్ని అమలు చేస్తున్నారు గతంలో మూడు విడతలుగా (15 రోజుల వ్యవధిలో) బుకింగ్ చేసుకోవాల్సి వచ్చేది. ఇకపై రెండెకరాల పట్టా ఉన్న రైతులు ఒకేసారి బుకింగ్ చేసుకొని యూరియా తీసుకోవచ్చు. 2ఎకరాల నుంచి 5 ఎకరాలు ఉన్న వారు తమ బుకింగ్‌ను రెండు విడతలుగా చేసుకోవాలి. ఐదు ఎకరాలు, ఆపైన ఉన్న వారు మూడు విడతలుగా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒక బుకింగ్‌కు, మరో బుకింగ్‌కు మధ్య 20 రోజుల సమయం ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ మార్పుల వల్ల రైతులకు యూరియా సకాలంలో అందడమే కాకుండా, సాగు ప్రణాళికలు రూపొందించుకోవడానికి వీలు కలుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి పేర్కొన్నారు.

## రైతు డిస్కం ఏర్పాటులో ట్విస్ట్..!

రైతు డిస్కం ఏర్పాటు ప్రక్రియలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారికి మాతృసంస్థ అయిన దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) నుంచి అవసరమైన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ) నిరాకరించడం తీవ్ర చర్చకు దారితీసింది. ప్రభుత్వం ఆదేశాల మేరకు టీజీఎస్పీడీసీఎల్ కంపెనీ సెక్రటరీ అనిల్ కుమార్ ఈ ఏడాది మార్చి 1 నుంచి రైతు డిస్కం ఏర్పాటుకు సంబంధించి పూర్తిస్థాయిలో పనిచే స్తున్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసీఏ) వద్ద కంపెనీ నమోదు, అవసరమైన కార్పొరేట్ వ్యవహారాలు, తెలంగాణ విద్యుత్ నియం త్రణ కమిషన్ (టీజీఈఆర్సీ)లో పంపిణీ లైసెన్స్ దర ఖాస్తు తయారీ, సమర్పణ, కంపెనీ రిజిస్ట్రేషన్ చేసే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తనకు ఎన్‌వోసీని మంజూరు చేయాలని అనిల్ కుమార్ చేసిన విజ్ఞప్తిని టీజీఎస్పీడీసీఎల్ తిరస్కరిస్తూ రెండురోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. అనిల్ కుమార్‌కు ఎన్‌వోసీ జారీ చేయకపోతే రైతు డిస్కం ఏర్పాటులో మరింత జాప్యం నెలకొనే అవకాశాలుం టాయని విద్యుత్‌రంగ వర్గాలు అభిప్రాయపడు తున్నాయి.

**కొత్త నియామకాల్లేవ్.. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత**

విద్యుత్ సంస్థల్లో కొన్నేళ్లుగా కొత్త నియామకాలు లేకపోవడంతో క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఎస్పీడీసీఎల్‌లో సెక్షన్ స్థాయిలో ఏఈలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణ డిస్కం నుంచి పెద్ద సంఖ్యలో సిబ్బందిని రైతుడిస్కంకు డిప్యూటేషన్‌పై బదిలీ చేస్తే మరిన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉంటాయని పలు కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

## మళ్లీ స్టార్ట్.. ఇరాన్‌తో యుద్ధంపై డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన.. ఏమన్నారంట..!

పశ్చిమాసియాలో మరోసారి యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. ఇటీవలే ఇరాన్-అమెరికా మధ్య కుదిరిన శాంతి ఒప్పందంపై తాజాగా డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పదం గడువు ముగిసిపోయిందని బాంబు పేల్చాడు. టర్కీలో జరిగిన నాటో సదస్సు వేదికగా డోనాల్డ్ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారుగత 3 వారాల క్రితం ఇరాన్‌తో కుదుర్చుకున్న శాంతి ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌తో కుదుర్చుకున్న ఒప్పందం గడువు ముగిలిపోయిందన్నారు. హోర్ముజ్ జలసంధిలో మూడు వాణిజ్య నౌకలపై జరిగిన దాడులకు ప్రతికారంగా ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై అమెరికా దాడులు చేసిన కొన్ని గంటలకే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. బుధవారం టర్కీలో జరిగిన నాటో సదస్సులో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అయితే ఇటీవల రెండు దేశాల మధ్య కుదిరిన శాంతి ఒప్పందం గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. దానికి సమాధానం ఇస్తూ డోనాల్డ్ ట్రంప్ ఇలా అన్నారు. తన దృష్టిలో ఆ వీశీఖ ముగిసిపోయిందని.. ఇకపై వారితో లావాదేవీలు జరపడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. వారు నకిలీలు,మానసిక రోగులు, వారు హింసాత్మక స్వభావం ఉన్నవారు. ఒకవేళ వారి దగ్గర అణ్వాయుధం ఉంటే, వారు ఖచ్చితంగా దాన్ని వాడేస్తారు అని ట్రంప్ అన్నారు. అయితే ట్రంప్ ఈ ప్రటకన చేసిన కాసేపటికే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 3శాతం పెరిగినట్టు తెలుస్తోంది. అయితే, ఇరుపక్షాల చర్చల ప్రతినిధులు సంప్రదింపులు కొనసాగించవచ్చని.. ఆ చర్చల వల్ల జరిగేదేమి లేదని.. అదంతా టైం వేస్ట్ యవ్వారమని ట్రంప్ కొట్టిపారేశారు. అలాంటి పిచ్చివాళ్లతో మాట్లాడటం వల్ల వచ్చే లాభం ఏమీ లేదని నొక్కి చెప్పారు. అటు ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా గతంలో ఇలాంటి ధోరణినే అవలంబించింది. అమెరికా చర్యల వల్ల యుద్ధాన్ని ముగించే ఒప్పందంలోని ప్రాథమిక అంశాలు నిరుపయోగం అయ్యాయని పేర్కొంది.

## టీవీ షోలో అవకాశం పేరుతో.. మహిళపై అత్యాచారం

హైదరాబాద్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. టెలివిజన్ షోలో పాల్గొనే అవకాశం కల్పిస్తామని నమ్మబలికిన ఇద్దరు వ్యక్తులు ఓ మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. సికింద్రాబాద్‌లోని రాణిగ ంజ్‌లో మంగళవారం జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన 43 ఏళ్ల బాధితురాలు, వరకట్న వేధింపులు మరియు కుటుంబ కలహాల కారణంగా గత రెండేళ్లుగా భర్తకు దూరంగా ఉంటూ, తన ఏడేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తున్నారు. తన కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొనాలని ఉద్దేశంతో ఆమె హైదరాబా ద్‌కు వచ్చారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఉండగా ఓ వ్యక్తి ఆమెను పరిచయం చేసుకుని, టీవీ షో నిర్వాహకులతో తనకు పరిచయాలు ఉన్నాయని నమ్మబలికాడు. అనంతరం ఆమెను రాణిగంజ్‌లోని హైదర్ కాంప్లెక్స్‌లో ఉన్న ఒక నిర్మానుష్య భవనంలోకి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఆ తర్వాత మరో వ్యక్తి కూడా అక్కడికి చేరుకుని ఆమెపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. బాధితురాలు గట్టిగా కేకలు వేయడంతో నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. అనంతరం ఆమె నేరుగా మహంకాళి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## 'కొత్త కేటాయింపు కాదు'.. తాడిచర్ల కోల్ బ్లాక్ కేటాయింపుపై భట్టి క్లారిటీ

కేంద్ర మంత్రులను కలిసి చరిత్ర మొత్తం వివరించామని భట్టి అన్నారు. రాష్ట్రం నుంచి కొట్లాడి ఈ మైనింగ్ లీజుకు తెచ్చుకున్నామన్నారు. ట్రైబల్ ఏరియాలో ట్రైబల్స్ లేదా ప్రభుత్వ సంస్థలు మాత్రమే పని చేయాలని.. ప్రైవేట్ కంపెనీలు పని చేయడానికి అవకాశం లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా సత్తుపల్లి బ్లాక్ 3, కోయగూడెం బ్లాక్3కు టెండర్ వేశారని అన్నారు. బీఆర్ఎస్ బినామీలు ఆక్షన్‌లో పాల్గొని వాటిని దక్కించుకున్నారన్నారు. ఇన్నాళ్లూ సింగరేణికి తాడిచర్ల కోల్ బ్లాక్ లీజుకు ఇవ్వకపోవడం వల్ల వేల కోట్ల నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. గోదావరి పరిసరాల్లోని కోల్ బ్లాక్స్ అన్నింటినీ సింగరేణికి కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు.

## నిరంజన్ మృతి కలచివేసింది

కాగా, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్ కోరిక మేరకు గత నెల 17న పవన్ కల్యాణ్ హనుమకొండలోని అతని ఇంటికి వెళ్లి పరామర్శించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం అర్ధరాత్రి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో నిరంజన్ తుదిశ్వాస విడిచాడు. ఈ విషాద ఘటనపై పవన్ కల్యాణ్ ఎక్స్ (ఠ) వేదికగా స్పందిస్తూ.. తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. చిన్నారితో గడిపిన క్షణాలను ఆయన గుర్తు చేసుకున్నారు.

## భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడమే లక్ష్యంగా 'అల్-మాలిక్ ఇస్లామిక్ యూత్' ఏర్పాటు

ఆంధ్రప్రదేశ్‌లో ఉగ్రవాద ముఠా లింకుల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం ఉదయం నుండి ముమ్మర సోదాలు నిర్వహిస్తోంది. విజయవాడలోని వించిపేట ప్రాంతంలో నిందితుల ఇళ్లు, వారు నివసించిన స్థావరాలపై ఎన్ఐఏ అధికారులు ఏకకాలంలో దాడులు చేపట్టారు. ఇటీవల విజయవాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ఎన్ఐఏకు బదిలీ అయిన ఈ కేసు విచారణలో భాగంగా, నిందితులకు ఇతర వ్యక్తులు లేదా అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలతో ఉన్న సంబంధాలను వెలికితీసేందుకు ఈ తనిఖీలు జరుగుతున్నాయి. అంతకుముందు, ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై నిఘా ఉంచి ఈ ముఠా కార్యకలాపాలను కనిపెట్టి, నెట్‌వర్క్‌ను ఛేదించింది. ఈ కేసులో ఇప్పటివరకు విజయవాడకు చెందిన మహ్మద్ రహ్మతుల్లా షరీఫ్ (23), ఎండీ డానిష్ (27), మీర్జా సోహైల్ బేగ్ (23)లతో పాటు హైదరాబాద్‌కు చెందిన సయీదా బేగం (38), కర్ణాటక బళ్లారికి చెందిన అబ్దుల్ సలాంలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీహార్, ఢిల్లీ, రాజస్థాన్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ వంటి పలు రాష్ట్రాలకు చెందిన మొత్తం 12 మంది నిందితుల పేర్లు ఉన్నాయి. వీరంతా 'అల్-మాలిక్ ఇస్లామిక్ యూత్' అనే గ్రూపుగా ఏర్పడి, విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షకూర్ నిర్దేశకత్వంలో ఐసిస్, అల్-ఖైదా నెట్‌వర్క్‌ను భారత్‌లో విస్తరించడానికి పనిచేస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.

**దిగ్భ్రాంతికరమైన కుట్ర కోణాలు**

ఎన్ఐఏ అధికారుల విచారణలో నిందితులు తమ దేశద్రోహ ప్రణాళికలను అంగీకరించారు. భారత్‌ను ఇస్లామిక్ దేశంగా మార్చడం, భారత జాతీయ జెండా స్థానంలో ఐసిస్ జెండాను ఎగురవేయడం, 'గజ్వా-ఎ-హింద్' కోసం పనిచేయడమే తమ ముఖ్య లక్ష్యాలని వారు వెల్లడించారు. ఇందుకోసం ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ వేదికగా 'దీజుచీఠ జూవీ' అనే రహస్య గ్రూపులను క్రియేట్ చేశారు. ఇందులో కొంతమంది పాకిస్థానీయులు కూడా సభ్యులుగా ఉన్నట్లు గుర్తించారు. ఈ గ్రూపుల ద్వారా జిహాద్ కోసం ప్రాణాలర్పించడానికి సిద్ధంగా ఉన్న యువతను చేర్చుకుని, వారిని ఆత్మాహుతి దాడులకు ప్రేరేపించేవారు.

## తెలంగాణలో కేంద్రమంత్రి జేపీ నడ్డా పర్యటన..

పలు కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. ఈ మేరకు నడ్డా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. ఉదయం 10:55 నిమిషాలకు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు బీబీనగర్ ఎయిమ్స్‌కు వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 1:30 గంటల వరకు ఎయిమ్స్‌పై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు. 2:45 నుంచి బీబీనగర్ ఎయిమ్స్ నుంచి బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి బయల్దేరనున్నారు. మధ్యాహ్నం 3:30 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లనున్నారు. రేపు మధ్యాహ్నం 3:30 నుంచి 5 గంటల వరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో నడ్డా కీలక సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 5:10 గంటలకు బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి తాజ్ డెక్కన్‌కు వెళ్లనున్నారు. సాయంత్రం 5:30 నుంచి 7 గంటల వరకు తాజ్ డెక్కన్‌లో మేధావులతో సమావేశం కానున్నారు. తాజ్ డెక్కన్ నుంచి 7:10 నిమిషాలకు బయలుదేరి శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌నకు వెళ్లనున్నారు. రాత్రి 9 గంటలకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఢిల్లీకి జేపీ నడ్డా వెళ్లనున్నారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘన నివాళులు




**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**వైఎస్సార్ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్సార్ నిరుపేదలు, రైతులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని పేర్కొన్నారు.
ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఆరోగ్యశ్రీ, 108 ఉచిత అంబులెన్స్ సేవలు వంటి ప్రజాహిత కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేతగా వైఎస్సార్ గుర్తింపు పొందారని కొనియాడారు.
ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్సార్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొని ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

## ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఏస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

- చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన,
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్




**జులై 08 (సీ కే న్యూస్) చేగుంట**:చేగుంట మండలంలోని గాంధీ స్టాచ్ వద్ద ఏపీ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఆధ్వర్యంలో నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, మండల అధ్యక్షులు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ 108 వ్యవసాయ ఉచిత కరెంటు ఏక కాలంలో రెండు లక్షల రుణమాపి చేయడం జరిగింది, వైయస్ రాజశేఖర్ రెడ్డి చిరస్థాయిగా ప్రజల మెప్పు నాయకుడిగా ప్రజల గుండెలో నిలిచారు అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మసాయిపేట్ శ్రీనివాస్,పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, జనరల్ సెక్రటరీ మొహమ్మద్ ముజామిల్, ఓబీసీ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు మెహన్ నాయక్, చేగుంట పట్టణ ఉపసర్పంచ్ రఫీ, చౌదరి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్మ లక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంతోష్,మహేష్, రాజు కార్యకర్తలు పాల్గొన్నారు,

## మాట నిలబెట్టుకున్న మనోహర్ బాబు.

- చింతకాని గ్రామంలో సిసి రోడ్ల శంకుస్థాపన చేసిన కిలారు మనోహర్ బాబు .





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల కేంద్రంలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం బుధవారం చింతకాని గ్రామ సర్పంచ్ కిలారు మనోహర్ బాబు శంకుస్థాపన చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. మనోహర్ బాబు మాట్లాడుతూ ఆనాడు ఎన్నికల హామీలు భాగంగా నేను గెలిచిన వెంటనే ఐదవ వార్డులో నివసిస్తున్న ప్రతి ఒక్క మట్టి రోడ్డును సిసి రోడ్డుగా శ్రీ మల్లు భట్టి విక్రమార్క సహకారంతో నిర్మిస్తానని వాగ్దానం చేయడం జరిగింది
ఇచ్చిన మాట ప్రకారం ఐదవ వార్డు కాలనిలో ఉన్న ప్రతి ఒక్క మట్టి రోడ్డు సిసి రోడ్డుగా మార్చడం జరుగుతుంది
ఇచ్చిన మాటకు ఎప్పటికీ కట్టుబడి ఉంటామని గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు.
కార్యక్రమంలో ఐదవ వార్డు మెంబర్ పొనుగోటి బాబు, గ్రామ నాయకులు కోలా నాగేశ్వరరావు,పొనుగోటి బాబురావు,పర్వాతలు,పొనుగోటి చిన్న రత్నాకర్,రంగచారి,చెన్నూరి నాగచారి తదితరులు పాల్గొన్నారు.

## కరువు, సంక్షోభం నుంచి రక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి: మాజీ మంత్రి పువ్వాడ

- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక ప్రకటించాలి
- మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- ఉమ్మడి ఖమ్మం జిల్లాను కరువు, సంక్షోభం నుంచి రక్షించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**సి కె న్యూస్ ప్రతినిధి:**వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్న ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర కార్యాచరణ ప్రణాళికను ప్రకటించాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.
ఎల్‌నినోను కేవలం వాతావరణ మార్పుగా కాకుండా రైతుల జీవనోపాధి, తాగునీటి భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే కీలక సవాలుగా ప్రభుత్వం పరిగణించాలని పేర్కొన్నారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత స్పందించడం కాదని ముందస్తు ప్రణాళికతో నష్టాన్ని నివారించడం, ప్రజల ప్రాణాలు, జీవనోపాధిని కాపాడటం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో ఎల్‌నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గితే రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులు, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా వ్యవహరించకపోతే కరువు పరిస్థితులు, పంటల దిగుబడి తగ్గడం, తాగునీటి కొరత, భూగర్భ జలాల క్షీణత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని మాజీమంత్రి పువ్వాడ హెచ్చరించారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తాగునీరు, సాగునీటి అవసరాలు ప్రధానంగా నాగార్జునసాగర్, గోదావరి జలాలు, మున్నేరు, వైరా, పాలేరు, కిన్నెరసాని వంటి జలవనరులపై ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. వర్షపాతం తగ్గి జలాశయాలకు ఆశించిన మేర నీటి ప్రవాహం లేకపోతే రాబోయే కాలంలో తాగునీటి, సాగునీటి సమస్యలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు.
చెరువులు, కాలువలు, పంపింగ్ వ్యవస్థలు, మిషన్ భగీరథ మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయడంతో పాటు వర్షపు నీటి సంరక్షణ, చెరువుల పూడికతీత, జలాశయాల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు పడిపోయే అవకాశం ఉన్న గ్రామాలు, పట్టణాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ తాగునీటి వనరులు, అత్యవసర నీటి సరఫరా ప్రణాళిక సిద్ధం చేయాలని కోరారు. విద్యుత్ వినియోగం పెరగడంతో విద్యుత్ సరఫరాపై అదనపు భారం పడుతోందని చెప్పారు.
వర్షాభావ పరిస్థితులకు అనుకూలమైన పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పంటల బీమా, వ్యవసాయ సలహా సేవలను అందుబాటులో ఉంచాలని సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాస నిల్వలు, పశువులకు తాగునీటి ఏర్పాట్లు, పశువైద్య సేవలను ముందుగానే సిద్ధం చేయాలని కోరారు.
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అన్ని శాఖల సమన్వయంతో జిల్లా స్థాయిలో ప్రత్యేక ఎల్‌నినో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం సమీక్షించాలని వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రజలకు ఎప్పటికప్పుడు చేరవేసే ముందస్తు హెచ్చరిక వ్యవస్థను బలోపేతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రభుత్వానికి సూచించారు.



## కొండాపూర్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన హెచ్ఎం



**జులై 08 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలం కొండాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను బోనాల కాంప్లెక్స్ హెచ్ఎం కృష్ణారావు తనిఖీ చేశారు, ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణను పరిశీలించి ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ జులై నెలలో బేస్ లైన్ పరీక్ష నిర్వహించాలని, వారు తెలిపారు, కార్యక్రమంలో హెచ్ఎం ఎల్లం ఉపాధ్యాయులు పాల్గొన్నారు,

## అనంతు శీను కుటుంబానికి రఘున్న చేయూత

బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు

**గరిడేపల్లి సీకే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు**
మండలం పరిధిలో ఉన్నపరెడ్డి గూడెం గ్రామానికి చెందిన సుతారి మేస్త్రి అనంతు శీను కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేయడం జరిగింది హుజూర్నగర్ బిఆర్ఎస్ నాయకులు పిల్లుట్ల రఘు అన్న
ప్రజల నాయకుడు మన రఘు అన్న హుజూర్నగర్ నియోజకవర్గంలో ఏ పేద కుటుంబానికి ఆపద వచ్చిన తాను ఒక కొడుకు లాగా ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడుతున్న మన పిల్లుట్ల రఘు అన్నారు నియోజకవర్గంలో ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వాళ్లకి తోడుగా నిలబడటమే తను నైజం అని అన్నారు జిల్లా మాజీ మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గం సమన్వయకర్త వంటేద్దు నరసింహారెడ్డి సహకారంతో హుజూర్నగర్ లో ఉన్న ఏడు మండలాలలో ప్రతి గ్రామానికి ఏ సమస్య వచ్చినా కూడా తక్షణమే వస్తానని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సర్వారం సింగిల్ విండో మాజీ చైర్మన్ వీరం రెడ్డి శశీబి రెడ్డి గ్రామ వార్డు మెంబర్ వీరం రెడ్డి అంజిరెడ్డి వల్లపు దాసు జోష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి: టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గా భవాని



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నూతన పీఆర్సీ (పి ఆర్ సి)ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గా భవాని డిమాండ్ చేశారు. 2023 జూలై నుంచి అమలు కావాల్సిన పీఆర్సీకి ఇప్పటికే 36 నెలలు పూర్తయినందున, సంబంధిత కమిటీ నివేదికను తెప్పించి ఉద్యోగ సంఘాలతో చర్చించి తక్షణమే అమలు చేయాలని ఆమె కోరారు.
బుధవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు చెల్లించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏ విడతలను ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
హెల్త్ కార్డుల విధివిధానాలను రూపొందించి నగదు రహిత వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని, ఉపాధ్యాయుల సర్వీస్ నిబంధనలను రూపొందించి పర్యవేక్షణ అధికారుల పదోన్నతులు చేపట్టాలని కోరారు. అలాగే సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.
కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయడంతో పాటు సమ్మె కాలపు వేతనాలను మంజూరు చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని సవరించి ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని, బోధించే సబ్జెక్టుల వారీగా టెట్ నిర్వహించి సర్వీస్ వెయిటేజ్ కల్పించాలని కోరారు.
ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్స్, నోటు పుస్తకాలను తగినంతగా సరఫరా చేయడంతో పాటు విద్యార్థులకు అల్పాహార పథకాన్ని అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.
ఈ కార్యక్రమంలో తోటకూరి శ్రీను, జీడీఎస్వీ రమణ, ఉదారపు నాగేశ్వరరావు, భాగ్య, సునీత, సురేష్, శంకర్ రెడ్డి, ఖాదర్, మహేష్, పుల్లారావు, వెంకటేశ్వర్లు, ధర్మరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజ్వారంలో ఘనంగా వైయస్సార్ 77 వ జయంతి వేడుకలు

**సి కే న్యూస్** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని బిజ్వారం గ్రామంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు గ్రామ సర్పంచ్ వై శైలజ శ్రీనివాసరెడ్డి, గ్రామ సమక్షంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వై. శైలజ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళల సంక్షేమమే లక్ష్యంగా వైయస్సార్ పాలన సాగిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, వంటి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో వైయస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఆయన ఆశయాలు, విలువలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాకి సవరన్న, రూముల తిమ్మారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కొంకల గోకారన్న, సాయినాథ్ రెడ్డి, ఎల్లప్ప, శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వడ్డే గోపాల్, హేమంత్, గోపాలకృష్ణ, అంజి, మల్లీ, సుభాన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## లహరి ఓణీల, రాఘవ పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న చింతకాని మీడియా ప్రతినిధులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని : చింతకాని మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ల్యాబ్ టెక్నీషియన్, ప్రజా దర్బార్ న్యూస్ రిపోర్టర్ గడ్డం విజయ్--శ్రీ హేమలత దంపతుల కుమార్తె లహరి ఓణీల వేడుక, కుమారుడు రాఘవ పంచకట్టు వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, మీడియా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతకాని ప్రాంతానికి చెందిన మీడియా మిత్రులు వేడుకలో పాల్గొని చిన్నారులు లహరి, రాఘవలను ఆశీర్వదిస్తూ వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ మల్లేశ్వరి, శెట్టి సురేష్, కాశీబోయిన రామారావు, వేర్పుల కోటి, గండారపు రామారావు, గుడిది పిచ్చయ్య, వెన్నబోయిన సురేందర్, అంబటి శాంతయ్య, అనిల్ కుమార్ వెర్పుల తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ഥ

## నాగులవంచ గ్రామంలో ఘనంగా్ూ= జయంతి వేడుకలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ్ూ= ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, రైతు రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్ల పథకం, జలయజ్ఞం వంటి సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయని కొనియాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా ,ప్రజారంజక పాలన అందించిన మహానేతగా వైఎస్సార్ చిరస్థాయిగా గుర్తుండిపోతారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో నాగులవంచ ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, మండల నాయకులు అలస్యం బసవయ్య, అలస్యం సుధాకర్, ్ూజూ సొసైటీ డైరెక్టర్ మల్లంపల్లి నాగేశ్వరరావు, వార్డు మెంబర్లు చెట్టిపోగు నరేష్, గంథం ఇందిర--కృష్ణ, గురజాల జయకుమార్, దేవాలయ కమిటీ మెంబర్ వేముల కృష్ణ, మల్లంపల్లి సతీష్, నన్నాక నాగేశ్వరరావు, తన్నీరు వెంకటేశ్వర్లు,నెల్లూరి రమేష్ అలస్యం నరసయ్య, బాబు, జల్లా కామేశ్వరరావు, వంకాయలపాటి రమణ, కిలారి లక్ష్మీనర్సయ్య, కాకార్ల వీరయ్య, వేషాల సీతారాములు, , గడిపూడి రమేష్, కందరబోయిన చిన్నసైదులు, నెల్లూరి ఆనందరావు, ఎల్లంపల్లి సీతారామయ్య, ఎస్.కే. నాగులు, దేశబోయిన శ్రీనివాసరావు, జల్లా ప్రసాద్, బాస కొటయ్య, గర్లపాటి కాంతారావు, గర్లపాటి సుదర్శనరావు, ఎరువు పూర్ణచంద్రరావు, మరికంటి విమోచనరావు, సిలివేరి వెంకన్న, భట్టు నారాయణ, మెట్టెల రామకృష్ణ, కొల్లి సురేష్, బైరు వెంకటబాబు, జల్లా పుల్లయ్య, తటుకూరి చిన్న, ఉల్లి కృష్ణమాచారి, కంభం రామచంద్రయ్య, వేషాల చిన్న సీతారాములు, మహిళా కార్యకర్తలు మరియు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొని ూా= జయంతి వేడుకల్లో భాగస్వాములయ్యారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

**సికే న్యూస్ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య (౧+టూ+ఇజఖీూ) చైర్ పర్సన్,గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య ధరూర్ మండలం రాలంపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిర్మించిన గృహాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు
రాష్ట్ర మంత్రి శ్రీ వాకిటి శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా.
తెలంగాణ రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సహకార సమైక్య (౧+టూ+ఇజఖీూ) చైర్ పర్సన్, గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీమతి సరిత తిరుపతయ్య మాట్లాడుతూ, "ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రతి అర్హ కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గద్వాల్ నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తున్నాం"అని పేర్కొన్నారు.
అదేవిధంగా విద్య, వైద్యం,తాగునీరు, రహదారులు, వ్యవసాయం, మహిళా సాధికారత, యువత ఉపాధి వంటి అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ఆమె తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని, ప్రజల ఆశీస్సులు, సహకారంతో మరింత సేవాభావంతో పనిచేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, మహిళలు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..



# వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా చేగుంటలో

- కాంగ్రెస్ పార్టీ ఆశలు ప్రజల సంక్షేమ
- మండల అధ్యక్షులు వడ్ల నవీన్,



**జూలై 08 (సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట పట్టణ కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు, రైతు సంక్షేమం, ఆరోగ్యం, విద్య రంగాలకు చేసిన సేవలు చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. వైఎస్ఆర్ ఆశయాల సాధనే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. అనంతరం కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మసాయిపేట్ శ్రీనివాస్ ముజామిల్, అన్నం ఆంజనేయులు, మెహన్ నాయక్, సంద్రుగు స్రవంతి సతీష్,చౌదరి శ్రీనివాస్, రఫీ, కుర్మ లక్ష్మి, సంతోష్,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దివంగత మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి

- సందర్భంగా గద్వాల పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్ వద్ద జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి గారు, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి శ్రీ జయలక్ష్మి నర్సింహులు యాదవ్ గారు మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ బి. శంకర్ గారు మరియు డిసిసి వైస్ ప్రెసిడెంట్ రామేశ్వరమ్మ
- కలిసి వైఎస్సార్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వారి శుభాకాంక్షలు తెలిపారు



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందేశంప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పిస్తున్నాము.
రైతులు, పేదలు, విద్యార్థులు, మహిళల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన గొప్ప ప్రజానాయకుడు వైఎస్సార్ గారు. ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కోట్లాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాయి. ప్రజాసేవే పరమావధిగా భావించి, తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన ఆయన ఆదర్శం నేటి తరానికి స్ఫూర్తిదాయకం.
ఈ సందర్భంగా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, ప్రజా సంక్షేమం కోసం అదే నిబద్ధతతో పనిచేయాలని సంకల్పిద్దాం.
మహానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారికి జయంతి సందర్భంగా ఘన నివాళులు.
ఈ కార్యక్రమంలో..
డి.సి.సి మాజీ ప్రెసిడెంట్ పటేల్ ప్రభాకర్ రెడ్డి. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి మరియు
మున్సిపల్ కౌన్సిలర్ మరియు కో ఆప్షన్ నంబర్స్
మాజీ కౌన్సిలర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జి
కార్యకర్తలు పాల్గొన్నారు

# పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ రాజ్యంలోని సాధ్యమవుతుంది....



**పేదవాళ్ల ఆత్మగౌరవానికి చిహ్నం ఇందిరమ్మ ఇండ్లు.**
**తెలంగాణ రాష్ట్రంలోని గుడిసెలు లేని రాష్ట్రంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం...**
**మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు**

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**ర్యాలంపాడు ప్రజల మీ త్యాగం ఎప్పటికీ మరువలేనిది ఎమ్మెల్యే గారు..
ర్యాలంపాడులో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం.
ఈరోజు గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు నూతన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు వాకిటి శ్రీహరి గారు గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా గారు హాజరయ్యారు.
ఇందిరమ్మ ఇండ్ల శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు గారికి, ఎమ్మెల్యే గారికి గ్రామ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు..
ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల గ్రామంలో మొత్తం 256 లో గృహప్రవేశం 46 మంది లబ్ధిదారులు గృహప్రవేశాలు సరోజ, గోవిందమ్మ, విశాలాక్షి, జయమ్మ ఇండ్లను ప్రారంభించి ఈ సందర్భంగా లిమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, వాకిటి శ్రీహరి గారు పాటు స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా గారు రిబ్బన్ కటింగ్ చేసి గృహప్రవేశాలు చేసుకున్న లబ్ధిదారులకు కానుకలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
అనంతరం కుటుంబ సభ్యులతో మంత్రివర్యులు మాట్లాడారులిలి .
అనంతరం 62 స్వయం సహాయక సంఘాల సభ్యులకు రూ.5.74 కోట్ల విలువైన ఇందిర మహిళా శక్తి బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును రాష్ట్ర మంత్రివర్యులు ఎమ్మెల్యే గారు మహిళా సంఘ నాయకులకు అందజేశారు...
తదనంతరం ఋూరెడ్డి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే స్వగృహం నందు మంత్రివర్యులు భోజనం చేశారు.
రాష్ట్ర మంత్రివర్యులు గారికి ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు శాలువా కప్పి జ్ఞాపకం ఇచ్చి ఘనంగా సత్కరించారు ..
రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ..
పాలమూరు బిడ్డా రేవంత్ రెడ్డి గారు మన ముఖ్యమంత్రి కావడం గర్వకారణమన్నారు .
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి చేసుకుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేస్తున్నట్లు తెలిపారు.
తమ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలే కాకుండా కొత్త కార్యక్రమాలను కూడా అమలు చేసి ప్రజలకు చేరువ కావడం జరిగిందన్నారు. మొదటి విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని,
ప్రతి నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇల్లు కేటాయించడం జరిగింది. అదే విధంగా రెండో విడతలో కూడా 2000 ఇండ్లను కేటాయించడం జరిగింది.
అర్హులైన ప్రతి ఒక్కరికి రెండో విడతలోను ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.5 లక్షల సాయం అందజేస్తుందన్నారు. మూడు, నాలుగు విడతల్లోనూ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇటీవల కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసి వారి ఖాతాల్లో వారం రోజుల్లోనే డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు.
గద్వాల నియోజకవర్గంలో వివిధ మండలాల్లో తహసిల్దార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణాలకు ఈ వేదికపై నుంచి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు..
ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు అన్ని మౌలిక సదుపాయాలను కల్పించే విధంగా నా బాధ్యతగా తీసుకొని త్వరలోనే అన్ని సదుపాయాలను కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు..
రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడల శాఖల మంత్రి వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ....
పేద ప్రజల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహనీయుడు, ఆరోగ్యశ్రీ ప్రదాత,పేదల పెన్నిధి దివంగత నేత డా. వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి గారి జయంతి సందర్భంగా వారికి నివాళులు...
ముంపు గ్రామాల ప్రజలు దేవుళ్ళతో సమానమని, వారి త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. పునరావాస కేంద్రాల్లో నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. ముంపు గ్రామాల ప్రజల సహకారంతోనే ప్రాజెక్టులను నిర్మించుకొని లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు.
పార్టీలకు, వర్గాలకు అతీతంగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి, నిర్మించుకునేందుకు సహకారం అందిస్తున్నామన్నారు. గుడిసెలు, పెంకుటిల్లు ఉన్న వారికి కూడా పక్కా గృహాలు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింపజేయనున్నట్లు చెప్పారు.
ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ....
ర్యాలంపాడు రిజర్వాయర్ నిర్మాణంతో 1.80 లక్షల ఎకరాలకు సాగునీరు అందించామంటే ఆ ఘనత నిర్వాసితులైన ఈ గ్రామస్తులదేనని ప్రశంసించారు. ఆలూరు, గుడ్డెం దొడ్డి, చిన్నోనిపల్లి వంటి ముంపు గ్రామాల బాధితుల కష్టాలు తీర్చేందుకు పునరావాస కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.
అందులో భాగంగానే ర్యాలంపాడు పునరావాస గ్రామంలో 236 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించడం జరిగిందన్నారు. పునరావాస గ్రామాల్లో నివసించే ప్రజలందరికీ ప్రభుత్వం అండగా నిలబడి, అవసరమైన సహకారం అందిస్తుందన్నారు.
ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగానే ఇటీవల మహిళా సంఘాల ద్వారా బస్సులను కొనుగోలు చేసి ఆడపడుచులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలను మంజూరు చేసిందన్నారు.
ర్యాలంపాడు ఆర్ఉఆర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికీ 236 మందికి ఇందిరమ్మ ఇల్లు ప్రధానత కల్పించినందుకు మంత్రిగారికి ప్రత్యేక ధన్యవాదాలు...
అదేవిధంగా మన నియోజకవర్గంలోని ముంపు గ్రామాలకు ప్రత్యేకత గా దృష్టి పెట్టి ఇందిరమ్మ ఇళ్లను తోపాటు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గారు, =ఋూ, వీ=ూ, రాష్ట్ర మేకల గొర్రెల సహకార అభివృద్ధి చైర్మన్ సరిత, స్థానిక సర్పంచ్ వెంకటరామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాసులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నరసింహులు యాదవ్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి,డిసిసి ఉపాధ్యక్షురాలు రామేశ్వరమ్మ కురుమన్నూాజూ చైర్మన్ తిమ్మారెడ్డి, వెంకటేష్, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు, పటేల్ ప్రభాకర్ రెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, బండ్ల రాజశేఖర్ రెడ్డి, సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ శంకర్, కౌన్సిలర్స్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైయస్ రాజన్న జయంతి

- సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి



**గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం గ్రామంలో ఉమ్మడి రాష్ట్రం మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలుఅంగరంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మధ్య నిర్వహించడం జరిగింది గ్రామ సర్పంచ్ కేతేపల్లి నరసయ్య ఉపసర్పంచ్ మేకల మల్లారెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల కోటిరెడ్డి కందుల వెంకట్ రెడ్డి అంబంటి బాల్ రెడ్డి మునగంటి లింగయ్య సైదులు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# డిఎఫ్ఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన గంగారం మరియు కొత్తగూడ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



**సీకే న్యూస్ ప్రతినిది దుర్గం మురళి :** మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వచ్చి నూతనంగా బాధ్యతలు తీసుకున్న డి ఎఫ్ ఓ ( అటవిశాఖ ) మహబుబాబాద్ జిల్లా అధికారి భూక్య లావణ్య ని కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య గంగారం మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూప్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వజ్జ సురేందర్ లక్ష్మణరావు సర్పంచ్ కొడిశెల మిట్ట కొత్తగూడ మాజీ వైస్ ఎంపీపీ కాడబోయిన జంపయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల యూత్ మాజీ అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి సోషల్ మీడియా కోఆర్డినేటర్ భూక్య రాజు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ రాజరాజేశ్వరి మిక్స్డ్ ఫ్యాబ్రిక్ లిమిటెడ్ చేనేత సహకార సంఘం ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడిని సన్మానించిన ఎమ్మెల్యే గారు.



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు శ్రీ రాజరాజేశ్వరి మిక్స్డ్ ఫ్యాబ్రిక్ లిమిటెడ్ చేనేత సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు మంత్రి సురేష్, ప్రధాన కార్యదర్శి అక్కల శ్రీనివాసులు, సురేష్. గార్లను, కార్యవర్గ సభ్యులను లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారిని శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు....

# శ్రీకృష్ణ యాదవ సంఘం -- అధికారిక ప్రకటన



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**మా యాదవ సమాజానికి చెందిన 25వ వార్డు కౌన్సిలర్ శ్రీ మోహన్ యాదవ్ గారిని అసభ్య పదజాలంతో దూషిస్తూ, ప్రాణహాని కలిగించే విధంగా బెదిరించడం అత్యంత ఖండనీయమైన చర్య. ఇటువంటి భాష, బెదిరింపులు ప్రజాస్వామ్య సమాజంలో ఏమాత్రం ఆమోదయోగ్యం కావు.
ఈ ఘటనపై బాధితులు శ్రీ మోహన్ యాదవ్ గారు తన తోటి కౌన్సిలర్లతో కలిసి సంబంధిత పోలీసు అధికారులకు వినతిపత్రం సమర్పించారు. చట్టంపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. తప్పు చేసిన వ్యక్తిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము.
అయితే, సంబంధిత వ్యక్తిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకోకపోతే, నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యాదవ సమాజం ఏకమై రాజ్యాంగబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుంది. మా సమాజంలో విద్యావంతులు, న్యాయ నిపుణులు, ప్రజా ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో ఉన్నారు. మా గౌరవాన్ని కాపాడుకోవడం కోసం చట్టం పరిధిలో అవసరమైన ప్రతి చర్య తీసుకుంటాం.
యాదవ సమాజం ఐక్యతను ఎవరూ తక్కువగా అంచనా వేయవద్దు. ఒక యాదవుడిపై అన్యాయం జరిగితే, మొత్తం యాదవ సమాజం అతని వెన్నంటే నిలుస్తుంది. మా సంయమనం బలహీనత కాదు. న్యాయం జరిగే వరకు మా పోరాటం చట్టబద్ధంగా, ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతుంది.
న్యాయం జరగాలి... తప్పు చేసిన వారికి తగిన శిక్ష పడాలి... ఇదే శ్రీకృష్ణ యాదవ సంఘం యొక్క స్పష్టమైన డిమాండ్.
శ్రీకృష్ణ యాదవ సంఘం జోగులాంబ గద్వాల

# జిల్లా ప్రధాన న్యాయమూర్తికి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్.



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**జోగులాంబ గద్వాల జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కళ్యాణ చక్రవర్తిని జిల్లా కలెక్టర్ బుధవారం ఆయన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తికి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## సమయానికి బస్సు లేక విద్యార్థుల నరకయాతన



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :**గద్వాల జిల్లా శాంతినగర్: పాఠశాల, కళాశాలల వేళల్లో సరైన రవాణా సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శాంతినగర్ నుండి ఐజ వెళ్లే మార్గంలో ఉదయం, సాయంత్రం సమయాల్లో బస్సుల సంఖ్య చాలా తక్కువగా ఉండటంతో విద్యార్థుల ప్రయాణం నరకంగా మారింది.

**ఫుట్‌బోర్డ్ ప్రయాణం.. ప్రాణాల మీదకు ఆశ:**
సమయానికి బస్సులు రాకపోవడం, ఒకవేళ వచ్చినా ప్రయాణికులతో కిక్కిరిసిపోతుండటంతో విద్యార్థులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోంది. బస్సు డోర్ల వద్ద వేలాడుతూ, కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా స్థలం లేని పరిస్థితుల్లో విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారు. చదువుల కోసం ప్రతిరోజూ ఇంతటి ప్రమాదకర ప్రయాణం చేయాల్సి రావడం పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారులు స్పందించాలి:**
ఉదయం పాఠశాలలకు వెళ్లే సమయంలో మరియు సాయంత్రం తిరిగి వచ్చే వేళల్లో శాంతినగర్ – ఐజ మార్గంలో అదనపు బస్సులను నడపాలని విద్యార్థులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కొత్తగూడ 9వ వార్డులో ఓటర్ల ప్రత్యేక సర్వే (ఎస్ ఐ ఆర్) కార్యక్రమం



**సికే న్యూస్ ప్రతినిధి దుర్గం మురళి:**తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య
సూచనలతో కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని 9వ వార్డులో ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ
"స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్" కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తెలంగాణ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ ఇంటింటి ఓటర్ల సర్వే ప్రక్రియను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
బూత్ లెవెల్ అధికారులు ప్రతి ఇంటికీ వచ్చి ఇచ్చే ఎన్యూమరేషన్ ఫారాలను ఓటర్లు పూర్తి వివరాలతో నింపి సహకరించాలని, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా కొత్త ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, జాబితాలో మార్పులు చేర్పులు ఉంటే ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ రాజ్ కుమార్, వానరాసి మోహన్ చందావత్ అజయ్,పస్తాం మోహన్, గుగులోత్ ఈర్య,స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడ జరిగే రైతు మేళా కు సర్వం సిద్ధం.. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన ప్రదర్శనలు
- చింతకాని మండలంలో నిర్వహించే రైతు మేళా ను రైతులు వినియోగించుకోవాలి
- నూతన వ్యవసాయ సాంకేతికత, యాంత్రీకరణ, ప్రభుత్వ పథకాలపై ప్రత్యేక స్టాళ్లు
- జూన్ 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు
- చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్ ? రోడ్డు వద్ద రైతు మేళా స్టాల్స్, స్టేజి, భోజనం వసతులు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**
చింతకాని మండలం జగన్నాథపురం మత్కెపల్లి క్రాస్ ? రోడ్ వద్ద జూలై 9న నిర్వహించే రైతు మేళా కు సర్వం సిద్ధం చేశామని, స్టాళ్లతో అధునిక వ్యవసాయ పద్ధతుల ప్రదర్శనలను రైతులు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపు నిచ్చారు. జూలై 10 మధ్యాహ్నం రెండు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరాయన్నారు. కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తిచేస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కార్యక్రమ ప్రాంగణాన్ని సందర్శించిన కలెక్టర్, రైతు మేళా స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ ప్రదేశాలు, ప్రజల రాకపోకల మార్గాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, విద్యుత్, సమాచార కేంద్రాలు తదితర ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి అంశం సమయానికి పూర్తయ్యేలా సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.
కార్యక్రమ ప్రాంగణంలోని స్టాళ్లు, ప్రధాన వేదిక, భోజనశాలలు, పార్కింగ్ స్థలాలు, ప్రజల రాకపోకల మార్గాలు, పారిశుధ్య ఏర్పాట్లు, తాగునీటి వసతులు తదితర అంశాలను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ రైతులకు విజ్ఞానం, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ఒకే వేదికపై పరిచయం చేయాలనే లక్ష్యంతో రైతు మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాల ఉత్పత్తి, సేంద్రీయ వ్యవసాయం, వ్యవసాయ యాంత్రీకరణ, ఆధునిక సాగు విధానాలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, ప్రభుత్వ పథకాలపై వివిధ శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.
రైతులు కేవలం ప్రదర్శనలు మాత్రమే కాకుండా ఆధునిక వ్యవసాయ యంత్రాల పనితీరును ప్రత్యక్షంగా చూసే అవకాశం కల్పిస్తున్నామని, అధిక దిగుబడులు అందించే సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికత, పంటల వైవిధ్యీకరణ, విలువ ఆధారిత వ్యవసాయంపై ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు రైతులతో ప్రత్యక్షంగా మమేకమై వారి సందేహాలను నివృత్తి చేసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాతో పాటు పరిసర రైతులు, ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో రైతు మేళాకు హాజరై కొత్త సాంకేతికత, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రైతుల ఆదాయం పెంచే ఆధునిక వ్యవసాయ విధానాలను తెలుసుకునేందుకు ఈ మేళా చక్కని అవకాశమని చెప్పారు.
రైతు మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, మరుగుదొడ్లు, భోజన వసతులు, వైద్య శిబిరాలు, సహాయ కేంద్రాలు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ నియంత్రణ, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మహిళా రైతులు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని సూచించారు.
జూలై 10న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాదిగా రైతులు, ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున భద్రతా ఏర్పాట్లను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్, పార్కింగ్ ప్రాంతాలు, అత్యవసర సేవలు, వైద్య బృందాలు, అగ్నిమాపక ఏర్పాట్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేసేలా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరించాలని ఆదేశించారు.
అనంతరం ముఖ్యమంత్రి సభకు వచ్చే వాహనాల కోసం ఏర్పాటు చేసిన పార్కింగ్ కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్, ట్రాఫిక్ రూట్ మ్యాప్‌లను విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి ఏర్పాటును నాణ్యతతో, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ, పశుసంవర్ధక, ఉద్యానవన, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి సమన్వయమే కీలకం

- సర్పంచులు--గ్రామ కార్యదర్శులు కలిసి పనిచేయాలి: మంత్రి సీతక్క
- మహబూబాబాద్‌లో 482 మంది సర్పంచులు, 405 మంది కార్యదర్శులకు శిక్షణ



**పాలకుర్తి/మహబూబాబాద్, సి కే న్యూస్ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** గ్రామాల సమగ్రాభివృద్ధికి సర్పంచులు, గ్రామ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తేనే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. బుధవారం మహబూబాబాద్‌లోని ఆర్‌సీ కన్వెన్షన్ హాలులో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామపంచాయతీ సమగ్రాభివృద్ధి ప్రణాళిక శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలోని 482 మంది సర్పంచులు, 405 మంది గ్రామ కార్యదర్శులకు గ్రామాభివృద్ధి ప్రణాళిక, పంచాయతీరాజ్ చట్టం, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, జిల్లా కలెక్టర్ తదితరులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**మూడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ**
మంత్రి సీతక్క మాట్లాడుతూ...జూలై 8, 9, 10 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా మండల, డివిజన్ స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రోడ్లు, ఉపాధి హామీ, విద్యుత్, పాఠశాలలు, అంతర్గత రహదారులు వంటి అభివృద్ధి పనులపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. గ్రామాలే దేశ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. జలసిరి, ఉపాధి హామీ పనులకు ప్రాధాన్యం
జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి ఊటకుంట నిర్మాణం చేపట్టాలని మంత్రి సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా పనిదినాలు పెంచి గ్రామీణులకు ఉపాధి కల్పించాలని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను పారదర్శకంగా వినియోగించాలని కోరారు. పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ...గత మూడు నెలల్లోనే రాష్ట్రంలో ఏడు కోట్ల పనిదినాలు కల్పించామని తెలిపారు. గ్రామ కార్యదర్శులు, సర్పంచులు సమర్థవంతంగా పనిచేస్తే ప్రతి గ్రామంలో అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ... ఆరోగ్యం, విద్య, పారిశుద్ధ్యం, పోషకాహారం, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామపంచాయతీలకు సొంత ఆదాయ వనరులు పెంచుకోవడంతో పాటు బాల్య వివాహాల నివారణ, మరుగుదొడ్ల నిర్మాణం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.
ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ జాన్ వెస్లీ, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చింతకాని మండలం చింతకానిలో ముమ్మరంగా ఎస్ఐఆర్ కార్యక్రమం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలో చింతకాని గ్రామంలో ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి బి బి ఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన రమేష్ 83వ బూతులో బిఎల్ఓ తో కలిసి బిఎల్వోలు కలిసి ఓ టర్ మ్యాపింగ్ విధానాన్ని పరిశీలించారు అరుపులైన ప్రతి ఒక్కరికి ఓటర్ లిస్టులో పేరు వచ్చే విధంగా బిఎల్ఓ కి బిఎల్ఎ సహకరించాలని సమన్వయంగా పనిచేయాలని చింతకాని మండలంలో బి ఆర్ఎస్ బిఎల్ ఏ కోరడం జరిగింది గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఓటు వచ్చే విధంగా చూడాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ చింతకాని 83వ త్ బిఎల్ఎ జరగబోయిన కృష్ణ గ్రామ నాయకులు పాల్గొన్నారు మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్ మాజీ చిన్న కేశవ స్వామి చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు ఎతీం చింతకాని అధ్యక్షుడు పటాన్ షబ్బీర్ ఖాన్ పొద్దుటూరు గ్రామ అధ్యక్షుడు పాపిని రంగారావు ఆకులు చంద్రయ్య పరశు రాం తదితరులు పాల్గొన్నారు

## మద్యం తాగి వాహనాలు నడపొద్దు

- ప్రమాద స్థలాలను పరిశీలించిన డీసీపీ రాజా మహేంద్ర నాయక్



**పాలకుర్తి,సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** పాలకుర్తి మండలంలోని పాలకుర్తి, గూడూరు గ్రామాల పరిధిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాల ఘటన స్థలాలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పశ్చిమ మండల డీసీపీ రాజా మహేంద్ర నాయక్ పరిశీలించారు. ప్రమాదాలకు దారితీసిన కారణాలను సంబంధిత అధికారులతో సమీక్షించి, రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, తీవ్ర గాయాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపవద్దని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ ధరించకపోవడం వంటి కారణాల వల్లే అధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలంతా బాధ్యతాయుతంగా వ్యవహరించి రోడ్డు భద్రతకు సహకరించాలని కోరారు. పాలకుర్తి పోలీసులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగిస్తూ, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల సహకారంతో రోడ్డు ప్రమాదాలను తగ్గించి విలువైన ప్రాణాలను కాపాడుకుందామని డీసీపీ పిలుపునిచ్చారు.ఈ పరిశీలనలో సిఐ, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏవిఆర్ మీడియా మిత్రునిపరామర్శించిన

మహమ్మద్ రఫీ



**జులై 08 (సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండల్ మక్క రాజుపేట గ్రామానికి చెందిన
ఏ,వి,ఆర్ (ఎలక్ట్రానిక్ మీడియా) జర్నలిస్టు రవీందర్ నీ, చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ జర్నలిస్టు రవీందర్ కు గత కొద్ది రోజులక్రితం కలికి సర్జరీ అయిందన్న విషయం తీసుకున్న చేగుంట ఉపసర్పంచ్ రఫీ అతని స్వగృహానికి వెళ్లి వారిని పరామర్శించారు, మీపై దేవుని ఆశీస్సులు ఉంటాయి తొందరగానే కోలుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఉప సర్పంచ్ రఫీ తో పాటు, చేగుంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ రఘు రాములు, రుక్మాపూర్ ఉపసర్పంచ్ కొలుపుల రామస్వామి , మీడియా మిత్రులు నాగార్జున, , స్టాలిన్ నర్సింలు, సోమ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత రాజశేఖర రెడ్డి పయిల





**పరవాడ, సి కే న్యూస్ జులై 08:** మండల కేంద్రంలో సంత బయలువద్ద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేత, మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77 వ జయంతి సందర్భంగా అయన సేవలను, ప్రజా సంక్షేమ ఆశయాలను స్మరించుకుంటూ ఆయన కాంస్య విగ్రహానికి వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి పయిల శ్రీనివాస రావు, పరవాడ జడ్పీటీసీ పి.ఎస్. రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కోన రామారావు కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పయిల శ్రీనివాసరావు మాట్లాడుతూ వై.యస్ రాజ్ శేఖర్ రెడ్డి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించి, పేదలు, రైతులు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. ఆయన చూపిన సంక్షేమ మార్గాన్ని, ప్రజా సేవా స్ఫూర్తిని వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్తూ, వైయస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ మరింత పార్టీని బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. జడ్పీటీసీ రాజు మాట్లాడుతూ వ్యవసాయం, విద్య, వైద్యం, సామాజిక సంక్షేమ రంగాల్లో వైయస్ఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అదే స్ఫూర్తితో జగన్ ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి, అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగినా వైయస్ఆర్ సీపీ అండగా నిలుస్తుందని, పార్టీకి మద్దతుగా నిలిచిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని, ప్రజాసేవలో నిరంతరం ముందుండి పనిచేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడకుండా ఐక్యంగా ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చుక్క రాము నాయుడు, పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వర రావు, బూస అప్పలరాజు, చెల్లా కనకారావు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు పెదిశెట్టి శేఖర్, వార్డు అధ్యక్షులు అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, తాజా మాజీ సర్పంచ్ లు వెన్నల అప్పారావు, ఎంపీటీసీ లు చప్పా ప్రభాసన్యాసి రావు, గెడ్డం పుష్ప, చంద్రరావు, గొర్లి గోపి, మాజీ పార్టీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి కావలివాసు, జిల్లా ప్రచార విభాగ కార్యదర్శి పల్లా గోవింద్, పార్టీ మండల ఉపాధ్యక్షులు బొబ్బిలి సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి పయిల రాధా, మండలకార్యదర్సు లు తిక్కాడ సత్యన్నారాయణ, బత్తి అప్పారావు, యలమర్తి వెంకటరావు, వెన్నల సింహాద్రి, మడక సూరిబాబు, పయిల అప్పారావు టీవీ, పయిల హరీష్, పయిల పైడం నాయుడు, మాసవరపు అప్పారావు, బిసి సెల్ అడ్డూరి శ్రీను వాస్, సోషల్ మీడియా అధ్యక్షురాలు దివ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈతలపాక సన్యాసి రావు, బొండా సతీష్ బొద్దపు వెంకటరమణ, శ్రీను, తోట పవన్, కడవల రాజు, శీలం సూరిబాబు, పయిల అప్పారావు, పోలిరెడ్డి వెంకట రావు, సూరాడ తాతారావు, బొండా సతీష్, బోండా కేశవ, పార్టీ కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు పరిష్కారం కోసం కృషి.

**రాష్ట్ర అధ్యక్షులు నడికుదిటి అర్జున.**








**విజయనగరం, సి కే న్యూస్ జులై 08:** పట్టణంలో యూత్ హాస్టల్ బిల్డింగ్ లో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు నడికుదుటి అర్జున పాల్గొన్నారు. బుధవారం అర్జున అధ్యక్షతన జరిగిన విజయనగరం జిల్లా సాంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమావేశంలో ఇటీవల సముద్రంలో గల్లంతయిన మత్స్యకారులకు నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ గంగమ్మ తల్లి ని కోరుకోవడం జరిగినది. జిల్లాలో గల మత్స్యకారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సభ్యులు సభ దృష్టికి తీసుకురావడం జరిగినది. విజయనగరం సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాలు అయినటువంటి శ్రీకాకుళం, పార్వతిపురం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలలో గల సముద్రతీర ప్రాంతాలలో నివసిస్తున్న మత్స్యకారులు, మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకారుల సమస్యల పై విపులంగా సుదీర్ఘంగా చర్చించడం జరిగినది. ఈ యొక్క సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, ముఖ్యంగా మత్స్యకారి ముద్దు బిడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ గనుల శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించి ఆమోదించడ మైనది. ఈ యొక్క సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, సంఘం రాష్ట్ర కోశాధికారి కాటా గోపి, సంఘం కోర్ కమిటీ సభ్యులు పలపాల శ్రీనివాసరావు, కోర్ కమిటీ సభ్యులు అంపోలు సత్యనారాయణ, సంఘం ముఖ్య నాయకులు మురుముల్లు శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు, రాష్ట్ర ఆఫ్ కాఫ్ డైరెక్టర్ సింగిడి పాపారావు, మల్లేడు రాంబాబు, తిత్తి సాయి బలరాం, సింగిడి గణేష్, సోమశేఖర్, సొసైటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, నాయకులు అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో అభివృద్ధి--సంక్షేమం

- రాయపర్తి మండలంలో మూడు మహిళా సమైక్య భవనాలకు శంకుస్థాపన
- 19 మందికి రూ.19.02 లక్షల కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- మృతుల కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే



**పాలకుర్తి, సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** పాలకుర్తి నియోజకవర్గంలో బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభివృద్ధి, సంక్షేమ, పరామర్శ కార్యక్రమాలలో పాల్గొన్నారు. రాయపర్తి మండలంలోని కొలన్ పల్లి, కిష్టపురం, మోరిపిరాల గ్రామాల్లో రూ.10 లక్షల చొప్పున మహిళా సమైక్య భవనాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కిష్టపురంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు శాశ్వత సమావేశ వేదిక, శిక్షణా కేంద్రం, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు అనువుగా ఈ సమైక్య భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామీణ మహిళల స్వావలంబన కోసం ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందని చెప్పారు. అనంతరం రాయపర్తి రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ పథకాల కింద 19 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.19,02,204 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఈ పథకాలు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మరోవైపు తొర్రూరు మండలంలోని చీకటియపాలెం గ్రామంలో సీనియర్ జర్నలిస్ట్ బోలాగని శ్రీనివాస్, డొంక కృష్ణ కుటుంబాలను పరామర్శించారు. అలాగే కర్కాల గ్రామంలో విశ్రాంతి ప్రభుత్వ ఉద్యోగి సెగ్గం పిచ్చయ్య, మహిళా నాయకురాలు ఎర్ర అమృతమ్మ (చంద్రకళ అత్తమ్మ) కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాయపర్తి మండలం మహబూబ్‌నగర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కామాండ్ల సరస్వతి కుటుంబాన్ని కూడా పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. దివంగతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించిన ఎమ్మెల్యే, బాధిత కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కష్టకాలంలో తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ నత్తనడక



**ఓటర్లకు అందని ఎన్యూమరేషన్ ఫారాలు**

**గడువులోగా లక్ష్యం చేరడం కష్టమే: సామాజికవేత్త దొనికెన కుమారస్వామి**

**పాలకుర్తి/తొర్రూరు, సి కే న్యూస్ ప్రతినిధి పల్లె దేవేందర్ గౌడ్ :** రాష్ట్రంలో చేపట్టిన 'సర్' (రా×=) జనాభా గణన ప్రక్రియ నత్తనడకన సాగుతోందని, ఇప్పటికీ అధిక శాతం ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందలేదని సామాజికవేత్త దొనికెన కుమారస్వామి ఆందోళన వ్యక్తం చేశారు. తొర్రూరు మున్సిపాలిటీ, మండలంలోని పలు వార్డులు, గ్రామాల్లో మూడు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించిన ఆయన, సేకరించిన వివరాలను స్థానిక ఎమ్మార్వోకు వినతిపత్రంగా అందజేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ...ప్రజలు ఎక్కడ చూసినా "సర్ ఫారాలు ఇవ్వరా..?" అని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఈ నెల 24వ తేదీతో ఎన్యూమరేషన్ ప్రక్రియ గడువు ముగియనున్న నేపథ్యంలో, ఇప్పటికే రెండు వారాలు గడిచినా ఫారాల పంపిణీ కనీసం 50 శాతం కూడా పూర్తికాలేదని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోగా చేరుకోవడం కష్టసాధ్యమని అభిప్రాయపడ్డారు. ఓటర్ల గృహాల వివరాలు అందుబాటులో ఉన్నప్పటికీ, సంబంధిత సిబ్బంది మధ్య సమన్వయ లోపం కారణంగా ప్రక్రియ మందగించిందని ఆయన ఆరోపించారు. ప్రజలు తమ ఓటు నమోదుపై స్వయంగా అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల సంఘం వెబ్‌సైట్ లేదా జుజ×చీజు మొబైల్ యాప్ ద్వారా అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. సందేహాల నివృత్తికి 1950 టోల్‌ఫ్రీ నంబర్ను సంప్రదించాలని, అవసరమైతే ఈ-మెయిల్ లేదా పోస్టు ద్వారా కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికల సంఘం తక్షణ చర్యలు చేపట్టాలని, అవసరమైతే 'సర్' ప్రక్రియ గడువును పొడిగించే అంశాన్ని కూడా పరిశీలించాలని దొనికెన కుమారస్వామి కోరారు.

# సొంతిళ్లులా బీసీ గురుకులాలు, హాస్టళ్లు.





- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.
- 10 శాతం డైట్ ఛార్జీల పెంపు, రూ.500 కోట్ల సాస్కి నిధుల కేటాయింపు పై హర్షం
- బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం.
- సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు.

**అమరావతి, సి కే న్యూస్ జులై 08:** అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థుల డైట్ బిల్లులు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.500 కోట్ల సాస్కి నిధులు మంజూరు చేస్తూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీచేశారు. బీసీ బిడ్డల విద్య పట్ల సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి డైట్ ఛార్జీల పెంపుతో పాటు సాస్కి నిధులు మంజూరే నిదర్శనమన్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి సవిత ఒక ప్రకటన చేశారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడు అన్ని సంక్షేమ శాఖ మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత మిస్తున్న డైట్ ఛార్జీలకు పది శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు కల్పించే ఉద్దేశంతో రూ.500 సాస్కి నిధులు జారీచేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. ఈ నిర్ణయాల పై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల దృష్ట్యా అన్ని గురుకులాలు, హాస్టళ్లలో అమలవుతున్న పది శాతం డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకోవడం వల్ల విద్యార్థులకు మరింత నాణ్య మైన పౌష్టికాహారం అందించే వీలుకలుగుతుందన్నారు. ముఖ్యంగా బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం రెండేళ్లలో వందల కోట్లు వెచ్చిస్తోందన్నారు. అధికారం లోకి రాగానే గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల డైట్ బిల్లులను చెల్లించిందన్నారు. ఎప్పటికప్పుడు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తూ వస్తోందన్నారు.

**గురుకుల విద్యకు మరింత ప్రోత్సాహం.**

ఎంజేపీ గురుకులాల అభ్యున్నతికి తమ అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ఆరు ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాలలను కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. కొత్తగా పది గురుకుల పాఠశాలలను మంజూరు చేశామన్నారు. ఇప్పుడు ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు కల్పించాలన్న లక్ష్యంతో రూ.500 కోట్ల సాస్కి నిధుల మంజూరుకు సీఎం చంద్రబాబు ఆదేశించడం ఆనందకర విషయమన్నారు. డైట్ ఛార్జీల పెంపుతో సాస్కి నిధులు మంజూరుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం పై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేస్తూ, బీసీ బిడ్డల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ గురుకులాల్లో సొంతింటి కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నాణ్య మైన విద్యతో పాటు రుచికర మైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ఎంజేపీ గురుకులాల్లో ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశామన్నారు. బీసీ బిడ్డలు ఉన్నత చదువులు అభ్యసించేలా సీఎం చంద్రబాబు నాయుడు ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నారని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

ప్రకృతి పగ్గాలు చేజారిపోతున్న సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తీవ్రస్థాయి ఎల్‌నినో ముప్పు అంచనాలు నిజమవుతూ, 2026 నైరుతి రుతుపవన సీజన్ దీర్ఘకాలిక సగటులో 90శాతానికి పరిమితం కావచ్చని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. లోటు వర్షపాతం సంభావ్యత సాధారణ 16శాతంతో పోలిస్తే రెండింతలకు పైగా, అంటే 35శాతానికి చేరుకుంది. జూన్ నెలాఖరుకు దేశవ్యాప్తంగా వర్షపాత లోటు 40శాతానికి పైగా నమోదైంది. పసిఫిక్ మహాసముద్రంలో నినో-3.4 సూచీ ఎల్‌నినో పరిమితిని దాటిందని, గత ఏడాది కాలంలో తటస్థ- లానినో తిరిగి తటస్థ పరిస్థితుల మధ్య ఊగిసలాడిన సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఇప్పుడు స్థిరంగా పెరుగుతున్నాయని వాతావరణ శాస్త్రవేత్తలు నిర్ధరించారు. దీనికితోడు, హిందూ మహాసముద్రంలో సానుకూల ద్విధ్రువ పరిస్థితులు ఏర్పడితే ఎల్‌నినో దుష్ప్రభావాన్ని కొంతమేర తగ్గించే వీలుండేది. కానీ ఈసారి తటస్థ ద్విధ్రువ పరిస్థితులే కొనసాగుతాయని అంచనా వేయడంతో, ఆ ఊరటకూడా లేకుండా పోయింది. సోమాలి జెట్‌వంటి రుతుపవన వాహక గాలుల బలం, పశ్చిమ వాతావరణ కల్లోలాల పునరాగమనంవంటి అంశాలు రాబోయే వారాల్లో పరిస్థితిని మెరుగుపరచవచ్చన్న ఆశ ఉన్నా, జూన్‌లో నమోదైన భారీ లోటు వర్షపాతాన్ని పూడ్చుకోవడం అంత సులభం కాదు. ఫలితంగా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలు తీవ్ర ప్రభావిత జాబితాలో చేరాయి. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ గుర్తించిన 315 సున్నిత జిల్లాల్లో.. సాగునీటి సదుపాయం అంతంతమాత్రంగా ఉన్న 111 అత్యధిక ప్రాధాన్యత జిల్లాలు ఖరీఫ్ సాగుకు అతిపెద్ద సవాలుగా నిలిచాయి. అమెరికా వాతావరణ సంస్థ నోవా అంచనాల ప్రకారం, ఈ ఎల్‌నినో బలపడుతూ 2026-27 శీతాకాలం వరకు కొనసాగే అవకాశం 96 శాతం ఉంది. సాగు, జీవనోపాధి, ఆహార భద్రతపై దీర్ఘకాలిక ప్రభావం చూపే పరిణామమిది!


దేశ సేద్యరంగంలో దాదాపు 60శాతం వర్షాలపైనే ఆధారపడి జీవిస్తున్నారు. వీరు పండించే పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాలు దేశ పౌష్టికాహార భద్రతకు వెన్నెముక. వర్షపాతం సగటుకంటే తగ్గితే అది కేవలం దిగుబడులను దెబ్బతీయడమే కాకుండా, లక్షలాది రైతు కుటుంబాల ఆర్థిక స్థిరత్వాన్నే ప్రశ్నార్థకం చేస్తుంది. 2024-25లో దేశం రికార్డుస్థాయిలో 353.96 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసినప్పటికీ, అంతకుముందు 2021-22 నుంచి ఉత్పత్తిలో హెచ్చుతగ్గుల కారణంగా గోధుమలు, కొన్ని రకాల బియ్యం, చక్కెరపై తాత్కాలిక ఎగుమతి నిషేధాలు విధించాల్సి వచ్చిన అనుభవమింకా మరవలేనిది. ఈ సున్నితమైన సమతూకానికి ఇరాన్ యుద్ధం మరో పెద్ద సవాలుగా మారింది. ఇంధనాలు, ఎరువులు, ఖనిజాల అంతర్జాతీయ సరఫరా గొలుసులపై దాని ప్రభావం ప్రత్యక్షంగా రైతుల ఉత్పాదక వ్యయాలను పెంచుతోంది. దిగుమతి ఆధారిత ఎరువుల ధరలు పెరిగినకొద్దీ, ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వం తగినంత నిల్వ చేసినా, రబీ సీజన్ నాటికి కొరత ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే అస్థిర వర్షాలు, ఆలస్యమైన రుతుపవనాలు, ఆకస్మిక వడగాడ్పుల కారణంగా నష్టపోతున్న వర్షాధార రైతులు- ఎరువుల కొరత, పెరిగిన ధరల భారంతో మరింత అప్పుల ఊబిలో కూరుకుపోయే

## కమ్ముతోన్న కరవు!

ప్రమాదముంది. గత ఐదేళ్లలో అత్యధిక వర్షపాతం నమోదైన నెలలు, అత్యంత పొడి వాతావరణం నెలకొన్న నెలలు ఒకదానివెంట ఒకటి రావడం.. సంప్రదాయ రుతు చక్రాలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయనడానికి నిదర్శనం! ఈ పరిస్థితుల్లో సంప్రదాయ సాగు పద్ధతులను గుడ్డిగా అనుసరించడం క్షేమకరం కాదు. వాతావరణాన్ని తట్టుకునే విత్తనాలను ప్రతి జిల్లాకూ చేరవేయడం, వర్షాధార ప్రాంతాల్లో బహుళ పంటల విధానాన్ని ప్రోత్సహించడం, సేంద్రియ ఎరువులు- జీవబొగ్గు (బయోచార్) వంటి పద్ధతుల ద్వారా నేల నీటిని నిలుపుకునే సామర్థ్యాన్ని పెంచడంవంటి చర్యలు తక్షణావసరం. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగుకు ప్రాధాన్యమివ్వడం ద్వారానే స్థిరమైన దిగుబడులు సాధ్యం. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఏ పంట ఎప్పుడు వేయాలో, ఏ మేర నీటి యాజమాన్యం చేపట్టాలో రైతులకు స్పష్టంగా తెలియజెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది.

ఈ సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోవాలంటే నిల్వ మౌలిక సదుపాయాల బలోపేతం అత్యవసరం. దేశంలో వార్షికంగా 330 మిలియన్ టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతుండగా, శాస్త్రీయ నిల్వ సదుపాయం కేవలం 47శాతం ఉత్పత్తినే కప్పి ఉంచగలుగుతోంది. మిగిలిన 60-70శాతం ధాన్యం సంప్రదాయ గృహ నిల్వ పద్ధతుల్లోనే ఉండటంవల్ల కోతల అనంతర నష్టాలు గణనీయంగా ఉంటున్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో నిల్వ సదుపాయం 90శాతానికి పైగా ఉంటే, ఉత్తర్‌ప్రదేశ్, బిహార్‌వంటి రాష్ట్రాల్లో అది 50శాతం కన్నా తక్కువ. గ్రామస్థాయి నిల్వ సదుపాయం లేకపోవడం వల్ల రైతులు పంట కోతల వెంటనే మద్దతు ధర కన్నా తక్కువకే అమ్ముకోవాల్సిన దుస్థితి. ఎఫ్‌సీఐ, రాష్ట్ర సంస్థల వద్ద ప్రస్తుతం 917.83 లక్షల టన్నుల నిల్వ సామర్థ్యమున్నా, అందులో అధిక భాగం మిగులు రాష్ట్రాల్లోని పెద్ద గోదాములకే పరిమితమై, గ్రామీణ ఉత్పత్తిదారులకు దూరంగా ఉండటం ఒక పెద్ద లోపం. దాదాపు 63వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల (పీఏసీఎస్) స్థాయిలో గోదాములు నిర్మించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన "ప్రపంచంలోనే అతిపెద్ద ధాన్య నిల్వ పథకం" హర్షణీయమే అయినా, దాన్ని మరింత వేగంగా, ముఖ్యంగా లోటు వర్షపాత ముప్పు ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ప్రాధాన్యతా ప్రాతిపదికన అమలు చేయాల్సిన అవసరముంది. శీతల గిడ్డంగుల కొరత తీవ్రంగా ఉంది. దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు ఏడువేల శీతల గిడ్డంగుల్లో 60 శాతానికి పైగా కేవలం ఒకటి రెండు రాష్ట్రాలకే పరిమితమవడం పంపిణీలో అసమతుల్యతను చూపిస్తోంది. అందుకే -పంటల బీమా పరిధిని వర్షాధార భూములన్నింటికీ విస్తరించడం, మద్దతు ధరలకు కొనుగోళ్లను పెంచడం, గోదాము రసీదుల ఆధారంగా రైతులకు రుణ సదుపాయం కల్పించడం, వాతావరణ సూచనలను స్థానిక భాషల్లో సకాలంలో అందించడం వంటి చర్యలు సమాంతరంగా జరగాలి. వాతావరణ మార్పు ఇకపై నిత్య వాస్తవం. దాన్ని ఎదుర్కొనేలా విధానాలను, మౌలిక సదుపాయాలను సిద్ధం చేసుకోవడంలో ఆలస్యం చేస్తే, రేపటి ఆహార భద్రతకు నేడే మూల్యం చెల్లించక తప్పదు!!

## పనికొచ్చే పలుకు



## నిశ్శబ్దంగా ఎదుగుతున్నట్టే..!

లక్ష్యాలను సాధించలేదనే బాధ, పక్కవారితో పోల్చుకుంటూ వెనుకపడిపోయామనే ఆందోళన చాలామందిని వేధిస్తోంది. ముఖ్యంగా మెట్రో నగరాల్లో ఉండే ఉరుకుల పరుగుల జీవితంలో, తోటివారితో పోలికలు మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. కానీ, నిజమైన ప్రగతి ఎల్లప్పుడూ అందరికీ కనిపించేలా పెద్ద మైలురాళ్లు లేదా భారీ విజయాల రూపంలోనే ఉండాలని లేదు! మనకు తెలియకుండానే, నిశ్శబ్దంగా సాగిపోయే రోజువారీ క్షణాల్లోనే జీవితం ఎంత నిలకడగా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. మీరు సరైన దిశలోనే ప్రయాణిస్తున్నారా లేదా అనే సందేహం మీలో ఉంటే, మీరు అనుకున్నదానికంటే చాలా మెరుగైన స్థితిలోనే ఉన్నారని చెప్పడానికి కొన్ని కీలకమైన సంకేతాలిక్కడ చూడండి.

బాధ్యతలు, సందేహాలే మీ బలం..: మీ ఈమెయిల్ ఇన్‌బాక్స్ నిండిపోవడం, క్యాలెండర్‌లో పనుల జాబితా ఉండటం, కట్టాల్సిన బిల్లులు సిద్ధంగా ఉండటం ఒక్కోసారి భారంగా అనిపించవచ్చు. అయితే, సమాజం మిమ్మల్ని నమ్ముతోందని, మీపై ఆధారపడుతోందని చెప్పడానికి ఇదే సంకేతం. బాధ్యతలు ఉండటం అంటే మీరు ఇతరుల జీవితాల్లో ప్రాధాన్యత కలిగిన వ్యక్తిగా మారారని అర్థం.

అలాగే, "నేను చేస్తున్న పని సరైనదేనా? ఇంకా బాగా చేయగలనా?" అని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోవడం మంచి పరిణామం. ఆత్మపరిశీలన అనేది ఒక వ్యక్తి నిరంతరం ఎదగాలని కోరుకుంటున్నాడనడానికి రుజువు. నేర్చుకోవడం ఆపేసిన వారు ఎప్పుడూ తమను తాము ప్రశ్నించుకోరనే నిజాన్ని గ్రహించాలి.

మానసిక స్పష్టత, నచ్చిన పనుల కోసం సమయం..: మీ జీవితంలో ఎక్కడో ఏదో లోపముందని లేదా ఒక విషయం సరిగ్గా సాగడం లేదని మనసుకు అనిపిస్తే, అది మీలో ఉన్న అవగాహనకు నిదర్శనం. ఏది తప్పుగా ఉందో గుర్తించడమే, జీవితాన్ని సానుకూల మార్గంలోకి మళ్లించడానికి పడే మొదటి అడుగు.

ప్రస్తుత బిజీ లైఫ్‌లో మీకు నచ్చిన పుస్తకం చదవడానికో, చిన్న అలవాట్లను కొనసాగించడానికో లేదా వారాంతాల్లో కాస్త ప్రశాంతంగా గడపడానికో సమయం కేటాయిస్తున్నారంటే, మీరు కేవలం బతకడం లేదు.. జీవితాన్ని ఆస్వాదిస్తూ జీవిస్తున్నారని అర్థం.

గతాన్ని చూసి గర్వపడటం.. భవిష్యత్తుపై ఆశ: ఒకప్పుడు "ఈ కష్టంనుంచి ఎలా గట్టెక్కుతాం?" అని భయపడిన రోజులను ఇప్పుడు గుర్తుచేసుకుని ప్రశాంతంగా నవ్వగలుగుతున్నారంటే మీలో అద్భుతమైన మానసిక స్థైర్యం ఉందని అర్థం. మీ గతంలోని చిన్న వర్షన్‌తో పోల్చితే, ఈరోజు మీరు ఎంతో పరిణతి సాధించారు. ఆనాడు మీరు కలలుగన్న కొన్ని క్షణాలను ఈరోజు నిజంగా అనుభవిస్తున్నారు.

"జీవితంలో ఎదుగుదల అనేది రాత్రికి రాత్రి వచ్చే మార్పు కాదు. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ, మనకు ఏది సెట్ అవుతుందో తెలుసుకోవడమే నిజమైన వ్యక్తిగత వికాసం" అని మానసిక నిపుణులు చెబుతున్నారు. కొత్త విషయాలను నేర్చుకోవాలనే కుతూహలం ఇంకా మీలో సజీవంగా ఉంటే, మీరు జీవితాన్ని మరింత అనుభవించడానికి సిద్ధంగా ఉన్నారని అర్థం. వచ్చేవారం ప్లాన్ చేసుకోవడం లేదా తదుపరి ట్రిప్ గురించి ఆలోచించడం వంటి చిన్న చిన్న భవిష్యత్తు ప్రణాళికలు కూడా మీలో ఉన్న ఆశావహ దృక్పథాన్ని ప్రతిబింబిస్తాయి.

జీవితం ఎప్పుడూ ఒకేలా సాగదు. ఒడిదొడుకులు ఎదురైనప్పుడు స్థిరంగా నిలబడటం, నమ్మకమైన వ్యక్తులతో బంధాన్ని కలిగి ఉండటం, కొత్త రోజుపై నమ్మకంతో ముందుకు సాగడమే మీరు జీవితంలో అద్భుతంగా రాణిస్తున్నారని చెప్పడానికి అసలైన నిదర్శనాలు.

# ఇది.. మనోభావ మాంద్యం!


దేశ ఆర్థిక వృద్ధి గణాంకాల్లో మెరుగ్గా కనిపిస్తున్నా, సామాన్యుడి మనసులో మాత్రం అలజడి రేగుతోంది. రిజర్వ్ బ్యాంక్ నిర్వహించిన తాజా వినియోగదారుల విశ్వాస సర్వేలో- పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వరుసగా మూడోసారి ప్రజల విశ్వాసం క్షీణించింది. ఉద్యోగ భద్రతపై నమ్మకం సన్నగిల్లుతుండగా, ఆదాయ అంచనాలు నీరసిస్తున్నాయి. ఇంతకాలం "ఇవాళ కష్టమైనా రేపు బాగుంటుంది" అనుకునే భారతీయుల ఆశావాదం సైతం ఇప్పుడు బలహీనపడటం ఆందోళన కలిగిస్తోంది. అధికారిక ద్రవ్యోల్బణం అదుపులో ఉందని గణాంకాలు చెబుతున్నా, సామాన్యుడి జేబుకు మాత్రం ధరల మంట తప్పడం లేదు. ఫలితంగా అనవసర ఖర్చులపై చేయి వెనక్కి లాక్కుంటున్న ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. దేశ జీడీపీలో అరవై శాతానికి పైగా వాటా వినియోగానిదే అయినప్పుడు, ఈ మనోభావ మాంద్యాన్ని విధానకర్తలు తేలిగ్గా తీసుకోకూడదు!




ప్రతి రెండు నెలలకోసారి రిజర్వ్ బ్యాంక్ దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలను కొన్ని సాధారణ ప్రశ్నలు అడుగుతుంది.. మీ ఆర్థిక పరిస్థితి ఏడాది క్రితం కన్నా మెరుగ్గా ఉందా, దిగజారిందా? మీ ఉద్యోగం ఎంత భద్రంగా ఉంది? ధరలు ఎంత వేగంగా పెరుగుతున్నాయి? మీ ఖర్చు అలవాట్లు ఎలా మారుతున్నాయి? జీడీపీ వృద్ధి రేటు, ద్రవ్యోల్బణం గణాంకాలంత హడావిడిగా వార్తలకెక్కకపోయినా, ఈ సర్వే ఫలితాలు దేశ ఆర్థిక నాడిని పసిగట్టడంలో కీలకమైనవి. 2026 మే నెలలో నిర్వహించిన తాజా రౌండ్ ఫలితాలు మాత్రం సాధారణం కాదు.. అవి తక్షణ శ్రద్ధ అవసరమని చాటిచెబుతున్నాయి! 19 నగరాల్లో నిర్వహించిన పట్టణ వినియోగదారుల విశ్వాస సర్వేలో, ప్రస్తుత పరిస్థితి సూచీ వరుసగా మూడోసారి క్షీణించి 95.7 నుంచి 90.7కు పడిపోయింది. వందకంటే తక్కువ నమోదైతే అది నిరాశావాద ధోరణికి సంకేతం. కేవలం ఒక్క రౌండ్‌లో పరిస్థితి "దిగజారింద"ని చెప్పిన కుటుంబాల శాతం 47.7శాతానికి చేరగా, "మెరుగైంద"ని చెప్పింది కేవలం 31.2శాతమే. దాదాపు 9వేల కుటుంబాలను కలుపుకున్న గ్రామీణ సర్వేలోనూ ఇదే ధోరణి ప్రతిబింబించింది. ప్రస్తుత పరిస్థితి సూచీ 95.2కు పడిపోగా, ఆర్థిక పరిస్థితిపై నికర స్పందన 2025 మే తర్వాత తొలిసారి రుణాత్మకంగా (మైనస్ 2.5) మారింది. 2025 మొత్తం స్థిరంగా ఉన్న ఉపాధి అంచనాలు సైతం ఇప్పుడు ప్రతికూలంగా మారడం గమనార్హం. అంతకన్నా ఆందోళనకరమైన అంశం.. భవిష్యత్‌పై ఆశావాదం సన్నగిల్లుతుండటం. నేటిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే రేపటిపై ఆశ పెంచుకోవడం భారతీయ వినియోగదారుల సర్వేల్లో కనిపించే ఒక సాధారణ లక్షణం. ఈ అంతరమే వినియోగ డిమాండ్‌కు నిశ్శబ్ద బలంగా నిలిచింది. కానీ ఇప్పుడు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో రెండింటిలోనూ ఆ అంతరం కుంచించుకుపోతోంది. పట్టణ భవిష్యత్ అంచనాల సూచీ 118.7కు పడిపోయి 2023 సెప్టెంబరు తర్వాత అత్యల్ప స్థాయికి చేరగా, గ్రామీణ అంచనాల సూచీ జనవరిలో 129.3 నుంచి మేలో 119.3కు గణనీయంగా తగ్గింది.

ఈ మనోభావ క్షీణతను కేవలం సర్వే గణాంకాలుగా కొట్టిపారేయలేని కారణం ఒకటుంది; భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో వినియోగానికి అత్యంత కీలక పాత్ర ఉంది. తాజా ఆర్థిక సర్వే ప్రకారం, 2025-26లో వ్యక్తిగత తుది వినియోగ వ్యయం (పీఎఫ్‌సీఈ) జీడీపీలో 61.5శాతానికి చేరింది- ఇది 2011-12 తర్వాత అత్యధిక స్థాయి. అంటే, దేశ వృద్ధి ఇంజిన్‌లో ప్రజల జేబులోంచి వచ్చే ఖర్చే అతిపెద్ద చోదకశక్తి. కానీ ఇప్పుడు అదే ప్రజలు విచక్షణాధీన ఖర్చులపై చేయి వెనక్కి లాక్కుంటున్నారు. పట్టణ కుటుంబాల్లో అనవసర ఖర్చులపై సెంటిమెంట్ మార్చిలో 21.1గా ఉంటే మేకి కేవలం 15.9కే పరిమితమైంది. గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇదే ధోరణి కనిపించి, నికర స్పందన 59.5 నుంచి 42.6కు ఒక్క రౌండ్‌లోనే పడిపోయింది. ఇది వినియోగ వస్తువులు, రిటైల్, సేవల రంగాలపై ప్రత్యక్ష ప్రభావం చూపే పరిణామం. దీనికితోడు ఒక విచిత్రమైన వైరుధ్యం కూడా బయటపడింది. అధికారిక రిటైల్ ద్రవ్యోల్బణం 2025-26లో సగటున 1.7శాతానికే పరిమితమై చాలా తక్కువగా ఉన్నా, ప్రజల అనుభవంలో ధరల భారం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. గ్రామీణ ప్రతివాదుల ప్రస్తుత ద్రవ్యోల్బణ అంచనా మేలో 5.9శాతానికి చేరి, మార్చితో పోలిస్తే 30 బేసిస్ పాయింట్లు పెరిగింది. రాబోయే ఏడాదికి వారి అంచనా ఏకంగా 7.2శాతానికి ఎగబాకింది. గణాంకాలు కొలిచేదానికి, కుటుంబాలు దుకాణంలో అనుభవించేదానికి మధ్య ఈ అంతరం కొత్తదేమీ కాదు. కానీ ఇది ఖర్చు, పొదుపు నిర్ణయాలను నేరుగా ప్రభావితం చేస్తుంది కాబట్టి దీన్ని విస్మరించలేం! ధరలు ఏడు శాతానికి పైగా పెరుగుతాయని నమ్మే వినియోగదారుడు, ద్రవ్యోల్బణం అదుపులో ఉందని విశ్వసించే వినియోగదారుడితో పోలిస్తే పూర్తి భిన్నంగా వ్యవహరిస్తాడు- అధికారిక సూచీ ఏం చెప్పినా సరే.

ఈ పరిణామాలన్నింటినీ ఒకచోట చేర్చి చూస్తే కనిపించేది- ఏదో ఒక్క సూచీలో మందగమనం కాదు, భావోద్వేగ స్థాయిలోనే నెలకొన్న అనిశ్చితి. ఇది చివరికి కొనుగోలు నిర్ణయాలుగా, పెద్ద వ్యయాలుగా, రుణం తీసుకునే ధైర్యంగా మారే అంతర్గత చోదకశక్తి. ఇలాంటి సర్వేలు కేవలం మనోభావాన్ని పట్టిస్తాయి తప్ప, వాస్తవ లావాదేవీలను కాదని, మనోభావాలు అస్థిరంగా ఉంటాయని వాదించవచ్చు. కానీ గ్రామీణ, పట్టణ ప్రాంతాలు రెండూ వరుసగా మూడో రౌండ్‌లో బలహీనమైన విశ్వాసాన్ని నివేదించినప్పుడు, భవిష్యత్ అంచనాలు వర్తమాన అవగాహనతో పాటే జారిపోతున్నప్పుడు, రెండు వర్గాల్లోనూ విచక్షణాధీన వ్యయ సంకల్పం మందగిస్తున్నప్పుడు- దీన్ని కేవలం సాధారణ అంశంగా కొట్టిపారేయలేం, ఒక సంకేతంగానే పరిగణించాలి! భారత వృద్ధి కథ ప్రధానంగా దేశీయ వినియోగంపైనే ఆధారపడి ఉంది, ఆ వినియోగం విశ్వాసంపైనే నిలబడుతుంది. సరిగ్గా ఇందుకోసమే రిజర్వ్ బ్యాంక్ ఈ సర్వేలను నిధులతో నిర్వహించి ప్రచురిస్తోంది- ఇవి ఒక ముందస్తు హెచ్చరిక వ్యవస్థగా పనిచేస్తాయి. కాగితంపై ఆర్థిక వ్యవస్థ ఎంత వేగంగా వృద్ధి చెందుతోందన్న దానికన్నా, సామాన్య భారతీయుడు తన ఆర్థిక భవిష్యత్తుపై ఎంత నమ్మకంతో ఉన్నాడన్న దానిపైనే విధానకర్తలు దృష్టి సారించాల్సిన సమయమిది. ధరల అవగాహన అంతరాన్ని పూడ్చే కమ్యూనికేషన్ వ్యూహాలు, గ్రామీణ ఆదాయ మద్దతు చర్యలు, ఉపాధి భద్రతపై విశ్వాసం పెంచే విధానాలు- వీటిపై శ్రద్ధ పెట్టకుండా, కేవలం స్థూల గణాంకాల ఆధారంగా వృద్ధిని వేడుక చేసుకోవడం అర్ధసత్యమే అవుతుంది. నగరంలో, పల్లెలో- రెండుచోట్లా ప్రజల నమ్మకాన్ని పునర్నిర్మించుకోవడమే నిజమైన ఆర్థిక పురోగతికి పునాది! ■



చాలామంది కేవలం నెలజీతాన్ని బట్టే ఆర్థిక విజయాన్ని అంచనా వేస్తారు. కానీ, నిజమైన ధనవంతులు తాము సంపాదించిన ఆస్తులు, పెట్టుబడుల ఆధారంగా విజయాన్ని కొలుస్తారు. నెలజీతం మీ ఖర్చులను తీర్చి, స్థిరత్వాన్ని మాత్రమే ఇవ్వగలదు. పూర్తి స్వేచ్ఛను ఇవ్వలేదు. పెట్టుబడులు, వ్యాపారాల ద్వారా వచ్చే ఆదాయం అలా కాదు. మీరు నిద్రిస్తున్నా, పని చేయకపోయినా మీ సంపద పెంచుతూనే ఉంటుంది. కాబట్టి సంపాదనలో కనీసం 10-30 శాతం భవిష్యత్తు కోసం పెట్టుబడి పెట్టండి. ఒక్కసారి కష్టపడి నిర్మించుకున్న పెట్టుబడుల వ్యవస్థ- కాలం గడిచేకొద్దీ మీ తరఫున నిరంతరం శ్రమిస్తూనే ఉంటుంది. అందుకే, -మీ డబ్బు కూడా మీ కోసం పనిచేసేలా ఈరోజే తొలి అడుగు వేయండి!

-మహాదేవ

## వింతల్లో వింతలు

## కొండను కొట్టిన స్టేషన్!



చైనాలోని చాంగ్‌కింగ్ నగరంలో ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌ను కేవలం 38 నెలల్లో నిర్మించి అబ్బురపరిచారు. 1.22 మిలియన్ చదరపు మీటర్ల విస్తీర్ణంలో- సుమారు 170 ఫుట్‌బాల్ మైదానాలంత పెద్దదిగా నిర్మించిన ఈ 'చాంగ్‌కింగ్ ఈస్ట్' స్టేషన్, న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ కన్నా ఆరు రెట్లు, వాటికన్ సిటీ కన్నా రెండింతలు పెద్దది. 29 ప్లాట్‌ఫారాలు, 15 రైలు మార్గాలు, ఎనిమిది అంతస్తులు, 16,500 టన్నుల ఉక్కు పైకప్పుతో ఇది గంటకు 16వేల మంది ప్రయాణికులను నిర్వహించగలదు. కొండ ప్రాంతంలో నిర్మించిన ఈ స్టేషన్ కోసం మొదట పర్వతాన్ని పేల్చి చదును చేశారు. 40వేల మంది కార్మికులు, రోబోటిక్ యంత్రాలు కలిసి 20 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు, 3.66 లక్షల టన్నుల ఉక్కుతో ఈ నిర్మాణాన్ని పూర్తి చేశారు. వారేవా చైనా అనిపిస్తోంది కదూ!




### హృదయం మురళి..
## ఇంట్రెస్టింగ్ ట్రైలర్

కోలీవుడ్ యంగ్ హీరో అథర్వ మురళి, మలయాళ స్టార్ యాక్టర్ ఫహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'హృదయం మురళి'. ఆకాష్ భాస్కరన్ దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎమోషనల్ అండ్ రొమాంటిక్ డ్రామాగా తెరకెక్కుతున్న సినిమా ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక యువకుడి జీవితంలో ఎదురయ్యే వన్-సైడెడ్ లవ్, భావోద్వేగాల చుట్టూ కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. జీవితం ముందుకు సాగుతున్నా కొన్ని జ్ఞాపకాలు, భావాలు ఎప్పటికీ చెరిగిపోవనే పాయింట్‌తో చిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో ప్రీతి ముకుందన్, కయాదు లోహర్ కథానాయికలుగా నటిస్తుండగా, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ ఎస్ దాదాపు 22 ఏళ్ల తర్వాత మళ్లీ నటుడిగా కనిపించనున్నాడు. అంతేకాకుండా సినిమాకు థమన్ అద్భుతమైన సంగీతాన్ని అందించారు. డాన్ పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మితమైన చిత్రంలో ఫహద్ ఫాజిల్ ఒక పవర్‌ఫుల్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను తెలుగులో అందిస్తుండగా, జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ఈ ట్రైలర్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

### సిల్వర్ స్క్రీన్‌పైకి
## 'దాదా' కథ!




భారత క్రికెట్ చరిత్రను మలుపు తిప్పిన అగ్రెసివ్ కెప్టెన్, 'ప్రిన్స్ ఆఫ్ కలకత్తా' సౌరవ్ గంగూలీ బయోపిక్‌కు సంబంధించిన క్రేజీ అప్‌డేట్ వచ్చేసింది. నేడు దాదా పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే గిఫ్ట్ ఇస్తూ ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు."దాదా-ది సౌరవ్ గంగూలీ స్టోరీ" అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రంలో గంగూలీ పాత్రను వర్సటైల్ యాక్టర్ రాజ్‌కుమార్ రావు పోషిస్తున్నారు. లార్డ్స్ మైదానం బాల్కనీలో గంగూలీ షర్ట్ విప్పి గాల్లో ఊపుతూ సెలబ్రేట్ చేసుకున్న చారిత్రాత్మక ఐకానిక్ క్షణాన్ని గుర్తుచేసేలా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను డిజైన్ చేయడం విశేషం. సినిమాను విక్రమాదిత్య మోత్వానే డైరెక్ట్ చేస్తుండగా.. లవ్ రంజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్,టి-సిరీస్ మరియు డీబీఎల్ సంస్థలు చిత్రాన్ని సమర్పిస్తున్నాయి. ఒక సాధారణ క్రికెటర్ స్థాయినుంచి ఇండియన్ క్రికెట్ మైండ్‌సెట్‌ను మార్చేసిన లీడర్‌గా దాదా ఎదిగిన ప్రయాణాన్ని సినిమాలో చూపించబోతున్నారు. ఫస్ట్ లుక్‌తోనే అంచనాలు పెంచేసిన ఈ చిత్రాన్ని, వచ్చే ఏడాది మే 14న ఈద్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. బాలీవుడ్‌తోపాటు క్రికెట్ ప్రపంచంలో కూడా ఈ బయోపిక్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

## కాంతార ఫ్యాన్స్‌కు గుడ్ న్యూసే..



భారతీయ సినీ పరిశ్రమలో సంచలన విజయాన్నందుకున్న చిత్రాల్లో 'కాంతార'ను ప్రస్తావించక తప్పదు. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన సినిమా ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు సాధించడమే కాకుండా, భారతీయ సంస్కృతి, జానపద సంప్రదాయాలను ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేసింది. తరువాత వచ్చిన 'కాంతార: చాప్టర్ 1' కూడా ప్రేక్షకులనుంచి అద్భుతమైన స్పందనే అందుకుని ఫ్రాంచైజీ స్థాయిని పెంచింది. ఈ రెండు చిత్రాలకు హీరో, దర్శకుడి బాధ్యతలు మోసిన రిషబ్ శెట్టి.. అభిమానులకు సూపర్ అప్డేట్ ఇచ్చారు. 'కాంతార' విశ్వం ముగియలేదని.. కొత్త అధ్యాయం సిద్ధమవుతుందని అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం 'జై హనుమాన్' చిత్రంతోపాటు 'కాంతార: చాప్టర్ 2' స్క్రిప్ట్‌పై సమాంతరంగా పని చేస్తున్నానన్నారు. నటుడిగా ఎంత బిజీగావున్నా దర్శకత్వాన్ని వదిలేది లేదనీ స్పష్టం చేశారు. "దర్శకత్వంతోనే నాకు మనశ్శాంతి, నిజమైన ఆనందం. నా రచయితల బృందంతో కలిసి కొత్త కథపై పని చేస్తున్నా" అన్నారు రిషబ్ శెట్టి. 'కాంతార: చాప్టర్-2' కథ ఎలాంటి నేపథ్యంలో సాగుతుంది? మునుపటి చిత్రాలకు కొనసాగింపుగా ఉంటుందా? లేక మరో కొత్త కోణాన్ని ఆవిష్కరిస్తుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. ఏదేమైన రిషబ్‌శెట్టి చేసిన తాజా ప్రకటనతో 'కాంతార' అభిమానుల్లో ఆనందం రెట్టింపైంది.




### బిజీ కారణంగా రాకాకు
## ఓకే చెప్పలేదట

అల్లు అర్జున్ హీరోగా అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'రాకా'. భారీ ప్రాజెక్ట్ సిద్ధమవుతోన్న ఈ చిత్రంలో నటించే అవకాశాన్ని ప్రీతి ముకుందన్ వదులుకున్నట్టు గతంలో వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ విషయంపై అట్లీ స్పందించారు. 'హృదయం మురళి' సినిమా ట్రైలర్ ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. "నేను ప్రీతి నటనకు పెద్ద అభిమానిని. నా డ్రీమ్ ప్రాజెక్ట్ 'రాకా'లో ఒక కీలక పాత్ర కోసం మొదట ఆమెనే సంప్రదించాను. అప్పటికే ఆమె బిజీగా ఉండటంతో మాకు డేట్స్ కేటాయించలేకపోయింది. దీంతో ఈ ప్రాజెక్టును ఆమె వదులుకోవాల్సి వచ్చింది" అని చెప్పారు. ప్రీతి రిజెక్ట్ చేసిన ఈ కీలక పాత్రను మలయాళ నటి ఫెమినా జార్జ్‌కు ఆఫర్ చేసినట్టు అట్లీ స్పష్టం చేశారు. ఆ పాత్రకు సంబంధించిన వివరాలను మాత్రం ప్రస్తుతానికి సస్పెన్స్‌గా ఉంచారు. 'కన్నప్ప'తో ఇండస్ట్రీకి పరిచయమైన ప్రీతి ముకుందన్ ఇటీవల 'బ్లాస్ట్' తో ప్రేక్షకులను అలరించారు. ఇప్పుడు తమిళ రొమాంటిక్ కామెడీ 'హృదయం మురళి'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. జులై 10న సినిమా విడుదల కానుంది.

## హాట్ స్టార్!



## ..వీరాధి వీరులంట!

రవితేజ, శ్రీ విష్ణు కాంబో ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్‌డేట్ సినీవర్గాలకు హాట్‌టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్టుకు 'వీరాధి వీరులంట' టైటిల్‌ను పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ టాక్. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నప్పటికీ, ఈ టైటిల్ ఇప్పటికే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా కథ, కామెడీ టోన్‌కు తగ్గట్టుగానే టైటిల్ ఉంటుందని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. చిత్రానికి హసిత్ గోలి దర్శకుడు. ఇప్పటికే శ్రీ విష్ణుతో 'రాజా రాజా చోర', 'స్వాగ్'వంటి చిత్రాలను తెరకెక్కించిన హసిత్ గోలి.. ఇప్పుడు రవితేజతో కలిసి మరో వినోదభరితమైన కథను సిద్ధం చేస్తున్నట్టు సమాచారం. దీంతో శ్రీ విష్ణు-హసిత్ గోలి కాంబినేషన్‌లో ఇది హ్యాట్రిక్ మూవీ కానుంది. పూర్తిస్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై స్టార్ నిర్మాత దిల్ రాజు, సోదరుడు శిరీష్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని సమాచారం. షూటింగ్‌ను ఆగస్టులో ప్రారంభించేలా చిత్ర బృందం సన్నాహాలు చేస్తోందట. వచ్చే సంక్రాంతి కానుకగా సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చే లక్ష్యంతో ప్లానింగ్ జరుగుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. రవితేజ ఎనర్జీకి శ్రీ విష్ణు రియల్ కామెడీ టైమింగ్ తోడైతే సినిమా వినోదానికి కొత్త నిర్వచనం ఇవ్వడం ఖాయమనే అభిప్రాయం మాత్రం అభిమానుల్లో ఉంది.

### టాక్సిక్ హీట్ వేవ్..
## తబాహి

రాకింగ్ స్టార్ యష్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా యాక్షన్ ఎంటర్‌టైనర్ 'టాక్సిక్' నుంచి మేకర్స్ క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. సినిమాలోని మొదటి సింగిల్ 'తబాహి' వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. వీడియోలో యాష్, కియారా అద్వానీల మధ్య ఉన్న హాట్ కెమిస్ట్రీ స్క్రీన్‌పై మ్యాజిక్ క్రియేట్ చేసింది. ప్రతి ఫ్రేమ్‌లోనూ వీరిద్దరి లవ్ అండ్ ఇంటెన్సిటీ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. పాట యావరేజ్‌గా ఉన్నప్పటికీ, విజువల్స్ మాత్రం సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేశాయి. గీతూ మోహన్ దాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నయనతార, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత, అక్షయ్ ఒబెరాయ్, సుదేవ్ నాయర్, అమిత్ తివారీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి రవి బస్రూర్, తనిష్క్ బాగ్చీ, ఫహీమ్ అబ్దుల్లా తదితరులు సంగీతం అందిస్తుండగా, ఈ తెలుగు వర్షన్ పాటకు రామజోగయ్య శాస్త్రి సాహిత్యం అందించారు. కెవిఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ, యాష్ సంయుక్తంగా నిర్మిస్తున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగష్టు 26న ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది.

